
# ధరణి ఆర్జీలను తక్షణమే పరిష్కరించాలి



చౌటుప్పల్ ,నవంబర్ 12 ప్రభాతవార్త : రెవెన్యూ అంశాల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

2 లో


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 13, నవంబర్ 2024 16 పేజీలు


# త్రిఫ్ట్‌లో గిఫ్ట్ కలెక్షన్

**చేనేత అధికారులకు చెయ్యి తడపాల్సిందే**

**బ్యాంకు అధికారుల డిపాజిట్ల కిరికిరి**

**బకాయిలకు, త్రిఫ్ట్ డబ్బులకు చిక్కుముడులు**

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

**ఆగం ఆగం అవుతున్న నేతన్న**



2 లో..

భువనగిరి, ప్రభాతవార్త : దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుకున్న చందనంగా చేనేత కార్మికుల పరిస్థితి తయారైంది. మూడు సంవత్సరాలుగా త్రిఫ్ట్ పథకం కింద జమ చేసిన డబ్బుల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన చేనేత అధికారులకు చెయ్యి తడపనిదే చేనేత కార్మికులకు త్రిఫ్ట్ నిధులు చేరడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉంటే పుండు మీద కారం చల్లినట్లు బ్యాంకు అధికారుల కొర్రీలు చేనేతలను కొర్రీలకు గురిచేస్తున్నారు. రైతులకు కానీ, చేనేతలకు కానీ ప్రభుత్వం నేరుగా అందించే రుణలబ్ధి (రుణసాయం) బకాయిలతో ముడి పెట్టవద్దని ప్రభుత్వం హెచ్చరిస్తున్నా బ్యాంకర్లు మాత్రం వెనకడుగు వేయడం లేదు. ప్రభుత్వం నుంచి త్రిఫ్ట్ నిధులు వచ్చినా సంతోషం లేకుండా బ్యాంకు అధికారులు చేనేత కార్మికులను ఆవేదనకు గురి చేస్తున్నారు.

# విజయోత్సవాలపై ఫోకస్

**14న ప్రారంభం**

**సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం**

**26 రోజులు నిర్వహించనున్న విజయోత్సవాలు**

ప్రభాతవార్త, సూర్యాపేట: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తికావస్తున్నందున ఏడాది పాలన విజయోత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీ శ్రేణులంతా విజయోత్సవాల నిర్వహణపై ఫోకస్ పెట్టారు. డిసెంబర్ 7వ తేదీన సంవత్సరకాలం పూర్తి కావస్తున్నందున ఈనెల 14 నుంచి డిసెంబర్ 9 వరకు విజయోత్సవాలు అన్నిచోట్ల నిర్వహించేందుకు పార్టీ శ్రేణులుసిద్ధం అవుతున్నారు. ఈ ఉత్సవాల నిర్వహణకు గాను కార్యాచరణ రూపొందించేందుకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేశారు.




2 లో..



2 లో

# రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**ధాన్యం కొనుగోలు పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్**

**వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్టు వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉండాలి**

మిర్యాలగూడ, నవంబర్ 12 ప్రభాతవార్త: ధాన్యం విక్రయించే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ మిల్లర్లకు సూచించారు. మంగళవారం వేములపల్లి మండలం శెట్టిపాలెం, మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి సమీపంలోని మిల్లుల్లో ధాన్యం కొనుగోలును పరిశీలించారు. అక్కడున్న రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

కలెక్టర్ త్రిపాఠి



2 లో..

# సమగ్ర సర్వేను వేగవంతం చేయాలి

నిడమానూరు నవంబర్ 12ప్రభాత వార్త : సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్ లకు చూయుంచేందుకు ప్రజలు ఆధార్, రేషన్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, వంటివి సిద్ధంగా ఉంచు కునేలా గ్రామాలలో టామ్ టామ్ వేయుంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశిచారు. సామజిక ఆర్థిక, విద్య ఉపాధి రాజకీయ, మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగామంగళవారం ఆమె నల్లగొండ జిల్లా నిడమానూరు మండలం లోని పలు గ్రామాల లోని సర్వను తనిఖీ చేశారు.

# త్రిఫ్ట్‌లో గిఫ్ట్ కలెక్షన్

**మొదటి పేజి తరువాయి...**

అసలే ప్రతికూల పరిస్థితుల్లో చేనేత వస్త్రాలను తయారు చేస్తే ఇల్లు గడవడమే కష్టంగా బతుకును కొనసాగిస్తున్న చేనేతలపై ఇటు అధికారులు, అటు బ్యాంకర్ల శరఘాతంగా తయారయ్యారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేత కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని జూన్ 24, 2017న ప్రతిష్టాత్మకంగా చేయూత పథకానికి (త్రిఫ్ట్)కు శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి అధికారుల అలసత్వంతో నిర్ధేశించిన లక్ష్యాలను నిలువ నీడ లేని నిరుపేద చేనేత కార్మికులు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అందుకోలేకపోతున్నారు. ఇదిలా ఉండగా మూడు సంవత్సరాల కాల పరిమితితో ఈ పథకాన్ని ప్రారంభించింది. వృత్తిపై ఆధారపడ్డ నేత కుటుంబాల నుంచి ప్రభుత్వానికి మరింత సానుకూలత లభించడంతో త్రిఫ్ట్ పథకాన్ని మరింత కాలం పొడిగించింది. ఈ పథకం గత ఆగష్టు 31తో ముగిసింది. వాస్తవంగా ఈ పథక ప్రధాన లక్ష్యం మగ్గంనేసే కార్మికునికి అనుబంధంగా ఇద్దరి కార్మికులకు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ ప్రభుత్వం త్రిఫ్ట్ పథకాన్ని రూపొందించింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 11,389 మంది కార్మికులు త్రిఫ్ట్ పథకంలో కొనసాగుతున్నారు. మగ్గంనేసే ప్రతి కార్మికుడు నెలకు రూ.1200లు చెల్లిస్తే ప్రభుత్వం మరో రూ.2400లు అనుబంధ కార్మికులు ఒకరు రూ.800లు చెల్లిస్తే ప్రభుత్వం మరో రూ.1600, మరొక కార్మికుడు రూ.600లు చెల్లిస్తే రూ.1200ల చొప్పున ప్రభుత్వం చెల్లించేలా త్రిఫ్ట్ పథకాన్ని రూపొందించింది. ఈ పథకంతో నిలువ నీడ లేకుండా నిత్యం సమస్యల లొగిళ్ల నడుమ కాలం వెళ్ళదీస్తున్న నేత కార్మికులకు కొండంత ప్రయోజనం చేకూరుతుంది. పథకం ముగిసి త్రిఫ్ట్ పథకం కింద కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలు 11 నెలలుగా నిలిచిపోయాయి. గత సెప్టెంబర్ త్రిఫ్ట్ పథకం కింద బకాయి నిధులకు కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ నేత కార్మికులకు చెందాల్సిన బకాయి నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఈ పథకం కింద జిల్లాలో 11,389 మంది నేత కార్మికులు రూ.33.69 కోట్ల నిధులను జమ చేస్తే ప్రభుత్వం నుంచి రూ.67.38కోట్లు జమ చేసి అందుకు సంబంధించిన త్రిఫ్ట్ మొత్తం నిధులు రూ.101.07 కోట్ల నిధులను విడుదల చేస్తూ జిల్లా అధికారులు మార్గదర్శకాలను జారీ చేశారు. ఫలితంగా అనేకమంది కార్మికుల మోకాళ్ల ఆనందం వెల్లువిరిసినా క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన మనోవేదనకు గురి కావాల్సిన పరిస్థితులు దాపురిచ్చాయి. కనిష్టంగా 32వేల నుంచి గరిష్టంగా 1,29వేల కార్మికులకు త్రిఫ్ట్ పథకం కింద ప్రయోజనం చేరే అవకాశాలు ఉన్నాయి. కాగా సందట్లో సడేమియాగా, స్థానిక చోటామోటా నాయకులతో జిల్లా పరిధిలో చేనేత చౌళి శాఖలో పనిచేసే కొంతమంది అధికారులు ఒక్కక్క లబ్ధిదారుడి నుంచి రూ.1000 నుంచి రూ.1500ల వరకు త్రిఫ్ట్ పథకం నిధులు జమ చేసేందుకు ఖర్చులుంటాయంటూ వసూలు చేస్తున్న పరిస్థితులు జిల్లాలో లేకపోలేదన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి తోడు పాత బకాయిల కింద చేనేత కార్మికులు త్రిఫ్ట్ పథకం స్కీం కింద విడుదలైన నిధులను తీసుకోకుండా కొన్ని బ్యాంకర్లను ఖాతాలను హోల్డ్‌లో పెట్టగా మరికొన్ని బ్యాగులు మరొక అడుగు ముందుకేసి వచ్చిన నిధిలో 10 శాతం నిధులను తమ బ్యాంకులో డిపాజిట్ చేస్తేనే నిధులను విడుదల చేస్తామంటూ కరాకండిగా తేల్చి చెప్తుండడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక దిక్కుతోచని సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. కన్నీళ్ల పర్యంతం నడుమ కాలం వెళ్లదీస్తున్న నేత కార్మికులను హక్కును చేర్చుకోవాల్సిన అధికార యంత్రాంగవే దొడ్డి దారిన చేనేత సంఘంలోని కొంతమంది సిబ్బందిచే బేరాసారాలు కుదుర్చుకుని త్రిఫ్ట్ పథకం నుంచి ప్రయోజనం పొందే లబ్ధిదారుల నుంచి వసూళ్ళ పర్వం కొనసాగించే వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపించాలంటూ కొంతమంది నేత కార్మికులు డిమాండ్ చేస్తున్నాయి.

# విజయోత్సవాలపై ఫోకస్

**మొదటి పేజి తరువాయి...**

ఈ ఉత్సవాల నిర్వహణకు గాను కార్యాచరణ రూపొందించేందుకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. 6 గ్యారంటీలు అమలు చేయడంలో ప్రభుత్వము ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించడం, 200 యూనిట్లు లోపు వారికి జీరో విద్యుత్ బిల్లులు ఇవ్వడం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందజేయడం, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం, తదితర పథకాల అమలుకు ప్రభుత్వం కంకణం కట్టుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం చేయాలని ఉద్దేశంతో విజయోత్సవాలను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమాలను నిర్వహించేందుకు సమాయత్తమవుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 11 మంది శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఉన్నారు. నల్లగొండ, భువనగిరి పార్లమెంటు సభ్యులు కూడా కాంగ్రెస్ పార్టీ వారే. దీంతో ఏడాది పాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలుచేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వము 50 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు ప్రకటించింది. 18 వేల కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేసినట్లు పేర్కొంది. మహిళా సంఘాలకు 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందజేశామని ప్రభుత్వము స్పష్టం చేసింది. ప్రభుత్వ విజయాలు, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలియజేసేలా చైతన్యపరిచేందుకు విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉండడంతో ప్రభుత్వము రూపొందించిన కార్యాచరణను సమర్ధవంతంగా అమలు చేసేందుకు ముందుకు సాగుతున్నారు. విజయోత్సవాలు ముగింపు డిసెంబర్ 9న హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. కళాకారుల ప్రదర్శనల తోపాటు మరెన్నో కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. గ్రూపు4 పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను కూడా ముగింపు సభలో అందజేయనున్నారు. అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు. పండుగ వాతావరణం లో విజయోత్సవాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. అంతేకాకుండా ఈనెల 14న ఎల్బీ స్టేడియంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని 14 వేలమంది పాఠశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పించడం, డైట్ చార్జీల పెంపు, కాస్మొటిక్ చార్జీల పెరుగుదల, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు తదితర కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్న విషయాన్ని గుర్తు చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే విద్యార్థులతో సమావేశం నిర్వహించేందుకు నిర్ణయించారు. విద్యార్థులతో మోడల్ అసెంబ్లీ నిర్వహణతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి కూడా విద్యార్థులు హాజరుకానున్నారు. ప్రభుత్వము విద్యా రంగ అభివృద్ధికి చేస్తున్న కృషి, ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కార్యక్రమాలను కూడా తెలియజేయనున్నారు. విద్యా వ్యవస్థలో ప్రవేశపెడుతున్న నూతన విధానాలు వస్తున్న ఫలితాలను విద్యార్థులకు వివరించనున్నారు.

# ధరణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

**మొదటి పేజి తరువాయి...**

జిల్లాలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా చేసుకున్న దరఖాస్తుల మేరకు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, ధరణి, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ వంటి ధృపత్రాలను ప్రజలకు సత్వరమే అందించే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం ఉండరాదని, సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం చౌటుప్పల్ లో ఉన్న సెరికల్చర్ రూర్బన్ సిల్క్ రీలింగ్ యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో గల లక్కారం 8 వ వార్డును సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ ఎన్యూమరేటర్ లు నిర్వహిస్తోన్న సర్వే తీరును పరిశీలించి, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సరైన విధంగా కుటుంబాల సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. ఏ ఒక్క ఫార్మ్ పట్ల నిర్లక్షయం చేయరాదని, ప్రతి ఫార్మ్ ను అత్యంత జాగ్రత్తగా నమోదు చేసి, సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని అన్నారు. అనంతరం చౌటుప్పల్ మండలంలో జై కేసారం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు సెంటర్ ల ను కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే ధాన్యం కొనుగోలు జరపాలని, సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. మాయిచ్చర్ మీటర్ ద్వారా ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సమగ్ర సర్వేను

# వేగవంతం చేయాలి

**మొదటి పేజి తరువాయి...**



సామజిక ఆర్థిక, విద్య ఉపాధి రాజకీయ, మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగామంగళవారం ఆమె నల్లగొండ జిల్లా నిడమానూరు మండలం లోని పలు గ్రామాల లోని సర్వను తనిఖీ చేశారు. ముందుగా నిడమానూరుమండల కేంద్రం లో గ్రామ పంచాయతి వీధిలో సర్వే నిర్వహిస్తున్న ఇండ్ల కు వెళ్లి ఎ న్యూమ రేటర్ చంద్ర కళ తో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎ న్నీ ఇండ్లు సర్వే చేసారని? ఇంకా ఎ న్ని ఇండ్లు ఉన్నాయని? ఆ బ్లాక్ లో మొత్తం ఎన్ని ఇండ్లు ఉన్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎవరినా ప్రజలు ఇండ్లలో లేనట్లాతే వారు ఎక్కడ నివాసం ఉంటే ఎక్కడ రాష్ట్రం లో ఎక్కడైనా నమోదు చేయించుకోవచ్చని అయితే సర్వే నుండి ఏ ఒక్కరూ మిస్ కాకుండా చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మండలంలో సావే నెమ్మదిగా నడుస్తుందని అందువల్ల వేగవంతం చేయాలని తహసీల్దార్ కృష్ణ చారి, ఎంపీడీఓ వెంకటషం, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ వేణి లను ఆదేశించారు సూపర్ వైజర్ లు వారి పరిధి లోని, గ్రామాల వారి గా ఇండ్ల వారి గా జాబి తాలను సిద్ధంగా వుంచు కోవాలని ఆదేశించారు. అనంతరం వల్లబాపురం గ్రామం లో సర్వే తనిఖీ భాగంగా ఇప్పటి వరకు అక్కడ తక్కువ ఇండ్లు సర్వే చేయడం పై పంచాయతీ కార్య దర్శి మొహను సర్వే ను వేగవంతం చేయాలని అలాగే ఆధార్ రేషన్ కార్డు ధరణి పాస్ బుక్ వంటివి ప్రజలు సిద్దంగా ఉంచుకునేలా గ్రాములో టామ్, టామ్ వేయుంచాలని ఈ విషయం ముందే పజలకు తెలియజెస్తే ఎ న్యూమరేటర్ వెళ్లే సమయానికి వీటన్నిటిని సిద్ధంగా వుంచు కుంటారని ఆదేశించారు. ఆ తర్వాత ఇదే మండలం తుమ్మడం గ్రామం లో సర్వే ను తనిఖీ చేయగా సూపర్ వైజర్ పని తీరు సరిగా లేక పోవ డం సర్వే పూర్తి గానెమ్మది గా నడుస్తూ డం మూ డు రోజు లలో 30ఇండ్లు చేయలేక పోవడం వంటి కారణాల తో వెంటనే సూపర్ వైజర్ నుమర్చాలని అతని రెమ్యూనరేటిషన్ ఆపేయాలని స్పెషల్ ఆఫసర్ తహసీల్దార్ ను ఆదేశించారు. అనంతరం రాజన్నగూడెం గ్రామంలోనసర్వే ను పరిశీలించారు. అక్కడి ఏ న్యూమరేటర్ గంగరాజు కుటుంబ యజమాను నుండి సమాచార సేకరణలో ఇబ్బంది పడుతున్నారని గమనించి మరోసారి ఏ న్యూమ రేటర్ లకు, సూపర్ వైజర్లకు సర్వే పై పూర్తి అవగాహన తహసీల్దార్ ఎంపీడీఓ లను ఆదేశించారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

**మొదటి పేజి తరువాయి...**

రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, మద్దతు ధర కల్పించాలని కోరారు. వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా పోలీసులు అందుబాటులో ఉండి ధాన్యం దిగుమతి చేయించాలన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని ఎంవీఅర్‌ఫంక్షన్‌హాల్‌లో మిర్యాలగూడ, దేవరకొండసబ్ డివిజన్ పోలీస్ సిబ్బందికి నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపును పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు అనంతరంసంబంధిత మందులు అందజేశారు. అనంతరం దామరచర్ల మండలం వాడపల్లి అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద అకస్మికంగాతనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం తెలంగాణలోకి రాకుండా కట్టదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, నిరంతరం అప్రమత్తంగాఉండాలని సిబ్బందిని అదేశించారు. అయన వెంట మిర్యాలగూడ, దేవరకొండ డిఎస్‌పిలు రాజశేఖర్‌రాజు, గిరిబాబు, సిఐలు వీరబాబు, నాగార్జున, కరుణాకర్, జనార్థన్, బీసన్న, సురేష్, ఎస్ఐలు కృష్ణయ్య, పి.లోకేష్, వెంకటేశ్వర్లు, హరికృష్ణ, సిబ్బంది తదితరులున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రంలో విద్యుత్ ఘాతంతో రైతు మృతి

*మునగాల నవంబర్ 12 ప్రభాతవార్త*

ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రంలో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతు ప్రమాదవశాత్తు తన ట్రాక్టర్ కు విద్యుత్ తీగలు అనుకొని విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని తాడువాయి గ్రామ శివారులో ఎస్ఎంపేట వద్ద చోటుచేసుకుంది, స్థానికులు ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తాడువాయి గ్రామానికి చెందిన చిర్రా సైదులు( 50 )అనే రైతు తన సొంత వ్యవసాయ పనుల నిమిత్తం తాడువాయి గ్రామ శివారులోని ఎస్ఎంపేట నందు తాడువాయి పిఎసిఎస్ ఆధ్వర్యంలో కలకోవా రోడ్ లో ప్రైవేటు ఇండస్ట్రీలో ఏర్పాటుచేసిన దొడ్డు రకం దాన్యం సేకరణ కేంద్రం నందు సైదులు తన పొలంలో పండిన వరి ధాన్యాన్ని అమ్మేందుకు తీసుకురావడం జరిగింది, దీనిలో భాగంగా ట్రాక్టర్ ట్రక్ లో నింపుకొని ఉన్న తన వడ్లను ధాన్యం సేకరణ కేంద్రంలో పక్కనే ఉన్న కాళీ ప్రదేశంలో ఆరబోసేందుకు ట్రాక్టర్ హైడ్రాలిక్ పైకి లేపుతుండగా పక్కనే ఉన్న విద్యుత్తు





వైర్లు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ట్రక్కు కు తగిలి విద్యుత్ ఘాతానికి గురి కావడం జరిగింది, ఈ ప్రమాదంతో రైతు అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

# రాష్ట్రస్థాయిలో జయకేతనం


### ..... ఈనెల 8,9,10 తేదీలలో నెట్ బాల్ అసోసియేషన్ ఆఫ్



**ప్రభాతవార్త నాగార్జునసాగర్** నవంబర్ 12తెలంగాణ ఆధ్వర్యంలో అదిలాబాద్ జిల్లా నిర్మల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ నెట్ బాల్ పోటీలలో స్థానిక హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ పాఠశాల కు చెందిన విద్యార్థిని, విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించారు. ఇందులో బాలికల జట్టు ప్రథమ స్థానం సాధించగా బాలుర జట్టు ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది . బాలికల జట్టుకు బి కీర్తన,ఎండి సభానూర్, జె సుప్లవి రాజ్,ఎస్ కే రిజ్వానా,బి కరుణ,పి మహేశ్వరి, ఆర్ సింధు,బి పూజ, ఎస్కే మెహెక్, జే దీక్షిత లు ప్రాతినిధ్యం వహించగా బాలుర జట్టుకు పి వెంకట సాయి,పృధ్వీరాజ్, నిఖిలేష్, మోహన్ స్వరూప్, నజీబ్, పవన్ కుమార్, లు ప్రాతినిధ్యం వహించారు. వీరిని నెట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ నల్లగొండ వారు అదేవిధంగా సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత, సిస్టర్ క్లారా, నల్గొండ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి, పిఈటి కిరణ్ కుమార్ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ కు సన్మానం

*హాలియా, ప్రభాతవార్త,నవంబర్ 12:*



హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి సులోచన దంపతులను అనుముల మండలం పేరూరు దేవస్థానం చైర్మన్ రిక్కల కొండారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం ఆయనని ఆలయ కమిటీ సభ్యులు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# మానవత్వం చాటుకున్న హాలియా లైట్ మోటార్ వెహికల్స్ యూనియన్

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 12:*



హాలియా మున్సిపాలిటీకి చెందిన గుర్కా బహదూర్ ముకుందాపురం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబానికీ హాలియా లైట్ మోటార్ వెహికల్స్ డ్రైవర్స్ ఒనర్స్ యూనియన్ సభ్యుల సహకారం తో 25,300/ రూపాయలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాధవరం నరేందర్ రావు, బొంగరాల యేసురాజు, మైనంపాటి సంతోష్ రెడ్డి, తొకల శివ, మధు నాయుడు, పెరిక సురేష్, అశోక్ చారి, శోభన్, నరేష్, కోటి,రాజు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

*త్రిపురారం,12నవంబర్,ప్రభాతవార్త:*



మండలంలోని లౌక్యతండ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త ధనావత్ స్వామి నాయక్ సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.మంగళవారం ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన ఘటన వివరాలను అడిగి తెలుసుకుని, మృతుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదే విదంగా స్వామి మృతదేహాన్ని ట్రైకార్ మాజి చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ సందర్శించి నివాళులర్పించారు. స్వామి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచులు ధనావత్ సుశీల్ నాయక్,పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు ధనావత్ కాంతారావు, వెంకటేశ్వర్లు,హనుమంతు ,తదితరులు ఉన్నారు.

# రాంబాబు మృతిపట్ల సంతాపం

**త్రిపురారం,12నవంబర్,ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన గుండా రాంబాబు గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు.స్థానిక తాజా మాజి సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి రాంబాబు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.మృతుని కుటంబానికి అన్నివేళలా అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో సూరారెడ్డి, కోటిరెడ్డి, అచ్యుత రామయ్య, వీర్రాజు,సుబ్బారావు,తదితరులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు

# జనంపల్లి గ్రామంలో వరుస దొంగతనాలు

*రామన్నపేట, నవంబరు12 ప్రభాతవార్త*



రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో వరుస దొంగతనాలతో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.గ్రామంలో సిసి కెమెరాలు అందుబాటులో ఉన్నా కూడా పది రోజుల క్రితం కోనేటి యాదయ్యకు చెందిన నాలుగు మేకలను గుర్తు తెలియని నిందితులు ఎత్తుకుని వెళ్ళారు. ఈ విశయంపై రామన్నపేట ఎస్సై మల్లయ్య ఆద్వర్యంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.ఈ సంఘటన గ్రామ ప్రజలు మరువక ముందే సోమవారం రోజు రాత్రి నక్కచిన్న రుక్కయ్య బావి వద్ద గల స్థానిక రైతులకు చెందిన రన్నింగ్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కరెంటు వైర్ కట్ చేసి బుడ్లను పగులగొట్టి అందులోని కాపర్‌వైర్‌ను తీసుకుని పారిపోయారు.ఈ విధంగా గ్రామంలో వరుస దొంగతనాలు జరుగడంతో పోలీసులు నిఘా పెంచి దొంగల బారి నుండి రక్షించాలని గ్రామ ప్రజలు పోలీసులను వేడుకుంటున్నారు.

# దొంగతనం కేసులో వ్యక్తికి జైలు శిక్ష

### 1000 జరిమానా విధించినట్లు దేవరకొండ జి.ఎస్.సి.యం కోర్టు తీర్పు వెల్లడి

**పెద్ద ఆడిశర్లపల్లి,12 నవంబర్ ,ప్రభాతవార్త** దొంగతనం చేసిన వ్యక్తికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమానా విధిస్తూ దేవరకొండ అడిషనల్ జి.ఎస్ .సి.ఎం మంగళవారం తీర్పు వెల్లడించినట్లు గుడిపల్లి ఎస్సై నర్సింహులు తెలిపారు. మండలంలోని రంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గజ్జల సుధాకర్ రెడ్డి ఇంట్లో ఈ సంవత్సరం జనవరి నెలలో దొంగతనం జరిగింది. బాధితుని ఫిర్యాదు మేరకు గుడిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. నిందితుడు కత్తి రవికుమార్ ఎ/వి నాగేశ్వరరావు,ఇ/వి నరసరావుపేట, గుంటూర్ జిల్లాకి చెందిన వారిని గుర్తించి అతన్ని పట్టుకొని కోర్టులో మంగళవారం నాడు హాజరు పరచగా న్యాయ అధికారి ఏడాది జైలు శిక్షతోపాటు రూ.1000 జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.నిందితున్ని చాకచక్యంగా పట్టుకొని శిక్షపడేలా చేసిన గుడిపల్లి ఎస్ఐ నరసింహులు, కోర్ట్ కానిస్టేబుల్ శేఖరును కొండమల్లేపల్లి సిఐ ధనంజయ అభినందించారు.

# ఆటో బోల్తా

## .... పది మంది కూలీలకు గాయాలు

### క్షతగాత్రులను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

### ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది

**పెద్ద అడిశర్లపల్లి (నేరడుగొమ్ము)12నవంబర్ ప్రభాతవార్త:** కూలీలను తరలిస్తున్న ఆటో అదుపుతప్పి రోడ్డుపై పల్టీ కొట్టడంతో పదిమంది వలస కూలీలకు గాయాలు ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్న సంఘటన నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం నేరేడుగొమ్మ మండలంలోని బుగ్గతండా కాచురాజుపల్లి పుష్కర ఘాటు వద్ద మంగళవారం నాడు ఘటన చోటు చేసుకుంది, స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూలి పని కోసం మాచర్ల మండలం రాయపురం గ్రామానికి చెందిన వలస కూలీలు పని కోసం మాచర్ల నుండి పొగిళ్లకి వెళ్లే మార్గమధ్యలో ఆటో బ్రేకులు రాక ప్రమాదవశాస్తూ ఆటో పల్టీ కొట్టడంతో ఆటోలో ఉన్న పదిమంది కూలీలకు తీవ్రమైన గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వారు తెలిపారు, వెంటనే స్థానికులు పోలీసులకు అంబులెన్స్ కు సమాచారం తెలపడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించినట్లు వారు తెలిపారు, ఈ విషయంపై నేరేడుగొమ్ము ఎస్ఐ సతీష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ఐఎల్ నూతన కమిటీ ఎన్నిక

కోదాడ, నవంబర్ 12, ప్రభాతవార్త:



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐలి) కోదాడ నూతన కార్యవర్గాన్ని కోదాడ బార్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా షేక్ అబ్దుల్ రహీం,ఉపాధ్యక్షులుగా కోదూరు వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శిగా ఎస్ వి చలం,జాయింట్ సెక్రటరీగా ఆవుల మల్లికార్జున్, కోశాధికారిగా చెన్న పెద్దబ్బాయి, మహిళా ప్రతినిధిగా వి రాంబాయి తో పాటు సభ్యులుగా నవీన్ కుమార్, సుల్తాన్ నాగరాజులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, ఐ ఎ ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. న్యాయం కోసం వచ్చే పేదలకు ఉచితంగా న్యాయ సేవలు అందించాలని కోరారు. ఈనెల 30న హనుమకొండలో జరిగే ఐ ఏ ఎల్ రాష్ట్ర సదస్సులో కోదాడ నుండి అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎ ఎల్ నాయకులు కక్కర్ల వెంకటేశ్వర్ రావు,దొడ్డ శ్రీధర్, కానుగ మురళి,నవీన్, బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏన్యూమరేటర్లకు సహకరించండి

నడిగూడెం, నవంబర్ 12, ప్రభాతవార్త.



మండలం లోని రామాపురం గ్రామం లో ఇంటింటి కుటుంబ సర్వేను మండల తహసీల్దార్ సరిత పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.ఇంటికి వచ్చేటువంటి ఏన్యూమరేటర్లకు సహకరించి వారు అడిగిన ప్రశ్నలు కు సరైన సమాచారం ఇచ్చి సర్వే విజయవంతానికి సహ కరించాలన్నాని అన్నారు. ఏన్యూమరేటర్లకుఆధార్, రేషన్ కార్డ్,పట్టాదార్ పాస్ బుక్ నెంబర్లు చూపించి తదుపరి జవాబు ఇవ్వగలరని కోరారు. ముఖ్యంగా ఎవరు ఎటువంటి జిరాక్స్ కాపీలు ఇవ్వకూడదని సూచించారు. సర్వేలో భాగంగా మీ ఇంటి ముందు స్టిక్కర్ వేయకుంటే లేదా స్టిక్కర్ వేసే సమయంలో మీరు అందుబాటులో లేకుంటే వార్డ్ ఆఫీసర్ కు తెలియజేస్తే వారు ఎంటర్ చేస్తారని తెలిపారు. తహసీల్దార్ తో పాటు ఎంపీడీఓ ఇమామ్,ఆర్ఐ గోపాల కృష్ణ, ఏపిఓ రామలక్ష్మి, ఏన్యూమరేటర్ వెంకన్న, కుటుంబ సభ్యులు భారీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప మాలాధరులకు అన్నదానం

నార్కట్‌పల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో గురుస్వామి మట్టిపల్లి యాదగిరి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలాధరులకు ప్రతి రోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణకేంద్రానికి చెందిన పల్లెరుచులు హాస్టల్ నిర్వాహకులు మురారిశెట్టి హరీష్ దివ్య దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్వాములకు అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో దాతల కటుంబ సభ్యులు, మాలాధరులు, దోసపాటి ప్రసాద్, విష్ణుమూర్తి,అమరవాది రాములు,గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అందుబాటులో ఉన్న ఎరువులు విత్తనాలను వినియోగించుకోగలరు

మాడుగులపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:



ఉమ్మడి వేములపల్లి మండలంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్)లోఅందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలను రైతులు వినియోగించుకోగలరని వేములపల్లి పీఏసీఎస్ చైర్మన్ జడ రాములుయాదవ్ కోరారు. రైతులు తమ తమ ఆధార్ కార్డు, భూమి పట్టాపాస్ బుక్ జిరాక్స్‌లను వెంట తెచ్చుకొని ఎరువులు, విత్తనాలను తీసుకోగలరన్నారు. ఎరువుల వివరాలు : యూరియా రేటు రూ. 266,డిఏపి రూ.1350, స్పిక్ 20:20:20:013 రూ.1160,ఐపి ఎల్ 20:20:013 రూ.1090, 14:35:14 రూ. 1700, రూ. ఫోటాష్ (ఎమ్ఓపి )రూ. 1550, జిప్సమ్ 400 గాను, విత్తనాలు ఎమ్‌టీయు 1010 (25 కిలోలు ) రూ.995, కే ఎన్ ఎమ్ 118 (25 కిలోలు) రూ.995 రూపాయలు ధర ఉన్నట్లు గాను రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు తెలిపారు.

# కార్తీక సోమవార శోభతో కిటకిటలాడిన ఆలయాలు

నార్కట్‌పల్లి, నవంబర్ 11 ప్రభాతవార్త



పరమశివునికి ప్రీతికరమైన కార్తీక మాసంలో దీపం, దానం, అభిషేకములతో స్వామి వారిని ప్రసన్నం చేసుకొని ఎంతో పుణ్యం సంపాదించు కోవచ్చు అని కార్తీక పురాణం తెలుపుతుంది.అంతటి మహి మాన్వితమైన కార్తీక మాసం అందునా సోమవారంను పురస్కరించుకుని మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న కార్తీక మాసోత్సవాలలో భాగంగా సోమవారం ఆలయంలో శివాలయంలో ప్రత్యేకాభిషేకములు, అర్చనలు, సహస్రతులు, మంగళహారతులతో భక్తులు స్వామి వారిని ఘనంగా పూజించారు.కార్యక్రమాలలో పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ దంపతులు, అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ దంపతులు, ధర్మకర్తలు జెరిపోతుల పద్మ, తొలుసూరి సత్తమ్మ, పసునూరి వాసవి, స్థానికులు దూదిమెట్ల స్రవంతి, పద్మ, వడ్డెగోని నాగమణి, సుజాత, శైలజ,జెరిపోతుల నాగలక్ష్మి, మల్లెబోయిన శ్రీనివాస్ లావణ్య, రజిత, లలిత, పసునూరి శ్రీశైలం దంపతులు, బోధమల్లికాంబ తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను పూజించారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నార్కట్‌పల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త



ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అన్ని గ్రామాలలో అమలు పరిచి అవులు, గేదెలు ఈ వ్యాధి బారిన పడకుండా ఉంటేందుకు కృషి చేయాలని డా॥నీరజ అన్నారు.మండలంలో ఉచిత గాలికుంటు కార్యక్రమం అమలు తీరును పరిశీ లించడానికి రాష్ట్ర స్థాయి అధికారిగా ఆమె మండలంలోని చిన్నతుమ్మలగూడెం, నార్కట్‌పల్లి, నక్కలపల్లి గ్రామాలను సందరి ్శంచి కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించారు.కోల్డ్ చైన్, టెంపరేచర్, ట్యాగింగ్ విధానాలను, వ్యాక్సినేషన్ కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించారు.ఈ నెల 14 వరకు అన్ని గ్రామాలలో ఉన్న ఆవులు, గేదెలకు టీకాలు అందాలని సూచించారు.కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా॥రవి నాయక్, డా॥భార్గవ్ సంతోష్, వివిఓ యాదయ్య, వి.ఏదుర్గా భవాని అనిత మరియు గోపాలమిత్రలు ఓఎస్‌లు పాల్గొన్నారు.

## కోదాడ



వార్త

# క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

నడిగూడెం, నవంబర్ 12, ప్రభాతవార్త.



క్రీడాకారులు క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకో వాలని తాసిల్దార్ సరిత అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వ హిస్తున్న టెన్త్ జోనల్ స్పోర్ట్స్ మీట్ ను మంగళవారం ఆమె పరిశీలించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. పలు క్రీడల్లో గెలుపొందిన విద్యారు లకు మెడల్స్ ను అందజేశారు. రెండు రోజులుగా క్రీడలు కొనసాగు తున్నాయి. క్రీడల్లో రాణించి పాఠశాలలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. గెలుపొందిన క్రీడాకారులను అభి నందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, ఎస్సై అజయ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ మధు నాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వాణి, ప్రిన్సిపాల్ రూసీ, పద్మ,వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య పరీక్షలు

నడిగూడెం, నవంబర్ 12, ప్రభాతవార్త.



ఆరోగ్య మహిళ కార్యక్రమం మంగళవార్ల త్రిపుర వరం ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు ఈ సందర్భంగా వైద్యాధికారి లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ వైద్య పరీక్షలను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఏఎన్ఎం లు ఆశా కార్య కర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు వినియోగించుకోవాలి


నడిగూడెం, నవంబర్ 12, ప్రభాతవార్త.



మండలంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించు కోవాలని తాసిల్దార్ సరిత కోరారు. మంగళవారం నడిగూడెం, కాగిత రామచంద్రపురం, నారాయణపురం, తెల్లబెల్లి, కరివిరాల గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినందున రైతులు ధాన్యాన్ని కేంద్రాలకు తరలించాలన్నారు. ధాన్యానికి మద్దతు ధర 2320 రూపాయలు ప్రకటించినందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ధాన్యం తేమ శాతం 17 వచ్చేవరకు కల్లాలలో ధాన్యాన్ని ఆరబోసి కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. మట్టి, రాళ్లు, చెత్త, తాలు ఒక శాతం కంటే ఎక్కువగా ఉండకూడదు అన్నారు. రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14న
## జర్ని కథల పుస్తకావిష్కరణ

*చిట్యాల రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త :*




చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు యాత్రా నేపథ్యంలో రచించిన జర్ని కథల పుస్తకాన్ని ప్రముఖ సాహితీవేత్త డా. ఏనుగు నరసింహారెడ్డి ఈనెల 14న పాఠశాల ఆవరణలో నిర్వహించే కార్యక్రమంలో అవిష్కరించ నున్నారని ఆపుస్తక సంపాద కులు, ఉపాధ్యాయులు పెరుమాళ్ళ ఆనంద్, డా. పొట్టబత్తుల రామకృష్ణ మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సాహితివేత్తలు మేరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ ఉప్పల పద్మ, శీలం భద్రయ్య, ప్రముఖ చిత్రకారులు కూరెళ్ళ శ్రీనివాస్ హాజరుకానున్నారని, కవులు, రచయితలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గ్యాస్ వినియోగంపై అవగాహన అవశ్యం

విద్యార్థిని,విద్యార్థులకు శిక్షణ




**కట్టంగూర్,నవంబర్ 12,ప్రభాతవార్త** గ్యాస్ వినియోగంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలని మండల విద్యాధికారి అంబటి అంజయ్య, బాలాజీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మిట్టపల్లి శివశంకర్‌లు పేర్కొన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నతపాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు గ్యాస్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా గ్యాస్ వినియోగించేటప్పుడు విద్యార్థిని విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి మిట్టపల్లి శివశంకర్ వివరించారు. ఈ సందర్భంగా ఇండేన్ గ్యాస్ క ంపెనీ వారు నూతనంగా ప్రవేశపెట్టిన సేఫ్టీ గ్యాస్ సిలిండర్ గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఏజెన్సీ వారు విద్యార్థిని విద్యార్థులకు పెన్నులను అందజేశారు. గ్యాస్ వినియోగంపై విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేయడంపై ఎంఈఓ అంబటి అంజయ్య నిర్వాహకులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కొంక ఆంథోని,చిన్ని శ్రీనివాస్, గఫూర్, శ్రీనివాస్‌రెడ్డి, ఏజెన్సీ సిబ్బంది ఏనుగు సైదులుగౌడ్, సుంకరబోయిన అశోక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపిఓ చలపతి జన్మదిన వేడుకలు

*కట్టంగూర్,నవంబర్ 12,ప్రభాతవార్త*

మండల ఇన్‌చార్జి పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి జన్మదిన వేడుకలను మంగళవారం మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయించారు. ఈకార్యక్రమంలో ఎపిఓ కడెం రాంమోహన్, ఎపిఎం కస్పరాజు సైదులు, సీనియర్ అసిస్టెంట్ సులోచన, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి కట్టబోయిన పెద్దయ్యయాదవ్, కట్టంగూర్ పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్‌గౌడ్, శేఖర్, టైపిస్టు వాణి, కంప్యూటర్ ఆపరేటర్లు రాఘవేంద్ర,శ్రీధర్,గోవిందరాజు,లక్ష్మణ్,శేఖర్,భూషణ్,గోవర్ధన్,రామలింగం, ఇందిరా, శాంతి, ఆఫీస్ సబార్డినేట్‌లు రాసమల్ల యాదగిరి,చకిలంమెట్ల సంతోష,కార్యాలయ సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



# కమ్యూనిస్టులు లేకపోతే దేశానికి భవిష్యత్ లేదు





సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి

**చిట్యాల రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త :** కమ్యూనిస్టులు లేకపోతే భారతదేశానికి భవిష్యత్ లేదని, సమస్యలపై ఎప్పటికప్పుడూ ప్రభుత్వాలను నిలదీసి పరిష్కారానికి పాటుపడేది వాళ్లేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. కమ్యూనిస్టుల బలోపేతానికి ఇంకా కృషి పెరగాల్సిన అవసరం ఉందన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని అమరజీవి కామ్రేడ్ రాచమళ్ళ రామచంద్రం ప్రాంగణంలో, కామ్రేడ్ పామనగుళ్ల జయమ్మ, కామ్రేడ్ ఆవుల జంగమ్మ నగర్ లో మంగళవారం నిర్వహించిన సీపీఐ(ఎం) 8వ మండల మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడమే కాకుండా ప్రజల సొమ్మును అదానీ, అంబానీలకు తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. రూ.6వేల కోట్ల ఖర్చుతో 80 దేశాలు పర్యటించిన ప్రధాని మోడీ పెట్టుబడులు తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్టంలో కేసీఆర్ అహంకారంతోనే ప్రజలకు దూరమయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తొలుత అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కమ్యూనిస్టులకు మంచి రోజులు వస్తున్నాయని చెప్పారు. ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ రైతు వ్యతిరేక చట్టాలను దేశవ్యాప్తంగా జరిగిన ఆందోళన ఫలితంగా రద్దు చేశారని, రైతులు పండించిన పంటకు మాత్రం గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. మహాసభల ప్రారంభ సూచకంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను సీనియర్ నాయకుడు బొంతల చంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఆపార్టీ నాయకులు కత్తుల లింగుస్వామి, జిట్ట సరోజ, ఐతరాజు నర్సింహాలు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు పామనగుళ్ళ అచ్చాలు, మెట్టు నర్సింహ, కల్లూరి కుమారస్వామి, నెల్లికంటి నర్సింహ, మెట్టు పరమేష్, బొబ్బలి సుధాకర్ రెడ్డి, లడే రాములు, ఎండీ జహంగీర్, కత్తుల యాదయ్య, జోగు లక్ష్మయ్య, పిన్నింటి నారాయణ రెడ్డి, మేడి సుగుణమ్మ , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి

**చిట్యాల రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో కొనసాగుతున్న సర్వే తీరును ఆయన మంగళవారం పరిశీలించారు. సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పత్రంలోని అన్ని ప్రశ్నలు అడుగుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్ లలో వివరాలను నమోదు చేయాలని చెప్పారు. ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో సర్వేకు సహకరించాలని తెలిపారు. సమాచారం నమోదులో ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధించిన అధికారులను వెంటనే అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు కొనసాగు తున్నందునా ప్రజలు ఉదయమే అందుబాటులో ఉంటారని ఆసమయంలోనే సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. సర్వేలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా, ఏ ఒక్క ఇంటిని వదిలి పెట్టకుండా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ప్రజలకు అర్థం అయ్యేలా తెలిపి వివరాలు సేకరించాలని, సర్వే పూర్తి చేసిన ఇంటికి స్టిక్కర్లు అంటించాలని అన్నారు. ఆయన వెంట తహశీల్దార్ కృష్ణా నాయక్, ఆర్ఐ జానీ షరీఫ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## మెరుగైన వైద్య సేవలు అందించాలి

పీహెచ్సీ వైద్యాధికారి ఉబ్బు నర్సింహా



**చిట్యాల రూరల్, నవంబర్ 12, ప్రభాతవార్త :** గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలను అందించాలని వెలిమినేడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉబ్బు నర్సింహా అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఉపకేంద్రంలోని పలు రికార్డు లను ఆయన తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య పరీక్షలు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, ఇతర కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈక్రమంలో ఉపకేంద్రానికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు రెడపాక హేమలత, ముటుకు లోజు సాయివాణి, ఆశా కార్యకర్త చెరుకుపల్లి లక్ష్మీదేవమ్మ, పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్‌పై దాడికి రెవెన్యూ ఉద్యోగుల నిరసన

*డిండి,నవంబర్ 12,ప్రభాతవార్త*



తెలంగాణలోని వికారాబాద్‌లో కలెక్టర్,అడిషనల్ కలెక్టర్లపై జరిగిన దాడిని నిరసిస్తూ మంగళవారం మండల రెవెన్యూ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మధ్యాహ్నం భోజనవిరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగులపై దాడిచేయడం గమనార్హమన్నారు. ఈసందర్భంగా దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులు, నాయబ్ తహశీల్దార్ ఉదావత్ రాగ్యానాయక్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నర్సింహ,సీనియర్ అసిస్టెంట్ ముస్తాఫా, రెవెన్యూ సిబ్బంది పాల్గొని నిరసన వ్యక్తంచేశారు.




# పత్తి మిల్లు ముందు రైతుల రాస్తారోకో

*మర్రిగూడ,12నవంబర్,ప్రభాతవార్త:*
మర్రిగూడ మండలంలోని ఎరుగండ్లపల్లి శివారులో ఉన్న శ్రీ లక్ష్మినరసింహస్వామి అగ్రో పత్తిమిల్లు ఎదుట రోడ్డుపై రైతులు మంగళవారం సాయంత్రం రాస్తారోకో నిర్వహించారు. భారీ వాహనాలు ,బస్సులు నిలిపివేసి ఆంధోళన చేపట్టారు. పత్తి కొనుగోళ్లు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ రైతులకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు వాపోయారు. ప్రతి మిల్లునుండి 1200నుండి 1500 క్వింటాలు మాత్రమే ప్రతిరోజు కొనుగోలు చేయాలని షరతులు విధించడంతో వందలమంది రైతులు వారం రోజులుగా పడిగాపులు కాస్తున్నారు. (సిసిఐ) కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా విధించిన షరతులవల్ల తీవ్ర నష్టపోతున్నారమని రైతులు భారీఎత్తున రోడ్డుపై ఆంధోళన చేపట్టి వాహనాలను నిలిపివేశారు. మర్రిగూడ పోలీసులు రంగప్రవేశంతో ఆంధోళన నుండి విరమించారు. అయితే ఎలాంటి కండీషన్ లేకుండా రైతులనుండి పూర్తిస్థాయిలో పత్తిని కొనుగోలు చేయాలని సిసిఐ ప్రతినిధి కోటేశ్వరరావును రైతులు నిలదీశారు. గత వారం రోజులుగా ఈ మిల్లు పరిధిలో 5నుంచి 6 వేల క్వింటాళ్ల పత్తి నిలువ ఉండి రైతులు పడిగాపులు కాస్తున్నారు. తక్షణం ప్రభుత్వ అధికారులు స్పందించి న్యాయం చేకూర్చాలని పత్తి రైతులు డిమాండ్ చేశారు. కాగా గంటల తరబడి రోడ్డుపైన రైతుల ఆంధోళన బస్సులు నిలిపివేతతో ప్రయాణికులు ఆటంకంతో తీవ్ర ఇబ్బందులు ఎదర్కొన్నారు. సిసిఐ బయ్యార్ కోటేశ్వర్‌రావును తీవ్రంగా విమర్శించారు. కోటేశ్వరరావు సహాయకుల


బయ్యార్‌ను రైతులు ఘోరావ్ చేశారు.



### నిబంధనలు ఎత్తివేయాలి: బూడిద సురేష్

సిసిఐ పత్తి కొనుగోళ్లపై రైతులను ఇబ్బంది పెడుతున్న నిబంధనలను ప్రభుత్వం ఎత్తివేయాలని సిపిఐ మర్రిగూడ మండల కార్యదర్శి బూడిద సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైందికాదని అన్నారు. వెంటనే ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, నిబంధనలను ఎత్తివేయాలని అన్నారు. నిబంధనలతో రైతులు రోజుల తరబడి సిసిఐ కేంద్రం ముందు ఎదురు చూడవలసిన పరిస్థితులు కనబడుతున్నాయని ,తక్షణమే నిబంధనలు ఎత్తివేసి పత్తి కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## నర్సిరెడ్డిని ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు

*చండూరు రూరల్,12నవంబర్,ప్రభాతవార్త:*
తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నూన్నూరి నర్సిరెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి డైరెక్టర్‌గా ఎన్నిక ైకైన సందర్భంగా ఆయనను మంగళవారం టిడిపి భువనగిరి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎండి షరీఫ్ ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.



# వడ్లకు తేమలేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలి

...పాలడుగు నాగార్జున డిమాండ్

**నాంపల్లి,12నవంబర్,ప్రభాతవార్త:** వరి తేమ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసి మద్దతు ధర ప్రకటించాలని ,వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో ఉన్న మార్కెట్‌యార్డులో ఉన్న ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మద్దతు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలలో ధళారుల బెడద లేకుండా ప్రభుత్వమే వరి తేమలేకుండా కొనుగోలు చేయాలని, అన్ని వడ్లను తీసుకోవాలని అన్నారు. ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి వస్తుందని, తేమ శాతం చూడకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిల్లర్లతో మాట్లాడి త్వరగా లారీలు వచ్చేవిదంగా చూడాలని, వర్షాలు వస్తే పట్టాలు లేక ఇబ్బందులు పడే అవకాశం ఉందని రైతులు ఆంధోళన చెందుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలకొరకు సిపిఐ(ఎం) మహాసభల నిర్వహన జరుగుతుందని అందరూ



సహకరించాలని పిలుపునిచ్చారు. గత కార్యక్రమాలను సమీక్షించుకుని భవిష్యత్తు కార్యక్రమాలకు, ఉధ్యమాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు వాసిపాక ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, పల్లేటి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జన చేస్తే జరిమానా


..మున్సిపల్ కమీషనర్ ఎండి. మున్వర్ అలీ

**చండూరు,12నవంబర్,ప్రభాతవార్త:** సర్వేక్షణ్–2024లో భాగంగా చండూరు మున్సిపాలిటీ పరిధిలో బహిరంగ ప్రదేశాలలో ఎవరుకూడా మల మూత్ర విసర్జన చేయకూడదని ,అలా చేస్తే జరిమానా విధించడం జరుగుతుందని చండూరు మున్సిపల్ కమీషనర్ ఎండి. మున్వర్ అలీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ టాయిలెట్స్‌ని వినియోగించుకోవాలని ,మున్సిపాలిటీ కార్యాలయం వెనుక, ఆర్‌టిసి బస్‌స్టాండ్‌లో పబ్లిక్ టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జన చేసినవారికి 500 రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు.



## విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

..డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్



**చింతపల్లి,12నవంబర్,ప్రభాతవార్త:** వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు సేవలందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి డా. పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. విటి నగర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోలేపల్లి రాంనగర్ పల్లె దవాఖాన, అంగన్వాడీ కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పల్లె దవాఖానలో రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు సేవలందించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు, పిల్లలకు అందుతున్న సేవల గురించి వాకబు చేశారు. గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించాలని, క్రమం తప్పకుండా పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధవహించాలని సూచించారు. వారి వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ కేస రవి, వైద్యాధికారి వంశికృష్ణ, సూపర్వైజర్ ,వైద్య సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదివి మంచి ర్యాంకు సాధించాలి


...జెడ్పీ సిఈవో ప్రేమకరణ్ రెడ్డి

**మునుగోడు,12నవంబర్,ప్రభాతవార్త:** విద్యార్థులకు పుస్తకాల పఠనం ఎంత ముఖ్యమో వాటి ద్వారా లభించే జ్ఞానం ఉన్నత స్థానాలకు తీసుకెళుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను సందర్శించి ,ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు లైబ్రరీ పుస్తకాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం జ్ఞానాన్ని పెంచుతుందని, విద్యార్థులు ఇష్టంతో చదివి రాబోయే మార్చిలో పదవ తరగతి పరీక్షలకు ఎలాంటి అలసత్వం వహించకుండా ఎక్కువ మంది 10 జిపిఎ తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతీక్ ఫౌండేషన్ సిఈవో గోనారెడ్డి, మునుగోడు మండల ఎంపిడివో విజయభాస్కర్, భవిత పాఠశాల నిర్వాహకులు వెంకట్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు అంజయ్య, సత్తిరెడ్డి, అన్నపురెడ్డి, గంగావతి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎయిడ్స్‌పై అవగాహన

*మునుగోడు,12నవంబర్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వైఆర్‌జి కేర్ ఆధ్వర్యంలో మంగళవారం మునుగోడు గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థకు చెందిన వర్కర్ ఎస్. వెంకన్న మాట్లాడుతూ ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండి ఎలాంటి అంటువ్యాధులు లేకుండా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ కౌన్సిలర్ హరికృష్ణ, డిఎస్‌ఆర్‌సి లింగస్వామి, సిఎస్‌సి వర్కర్ ధనుంజయ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరిలో యాజమాన్య పద్ధతులపై అవగాహన

నార్కట్‌పల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త

భారతీయ వరి పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ హైద్రాబాదు, ఎస్‌బిఐ ఫౌండేషన్ సిఎస్ఆర్ ఫండ్ సహకారంతో జిల్లా వ్యవసాయ శాఖ మరియు సేవా స్పూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని అక్కెనపల్లి గ్రామ రైతు వేదికలో రైతులకు సమగ్ర సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా తక్కువ పెట్టుబడితో వరి సాగు చేసే విధానాలైన నేరుగా విత్తే విధానం, డ్రం సీడర్ విధానం, పురుగులు కీటకాలు తెగుళ్ళ నియంత్రణ, ఎరువుల యాజమాన్యం, నీటి యామాన్యం, భూసార పరీక్ష, డ్రోన్ వాడకం యాంత్రీకరణ, నూతన వంగడాలు, సేంద్రీయ పద్ధతులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేయాల్సి న పనులు మెదలగు అంశలాలపైన శాస్త్రవేత్తలు డా॥ఎస్. వి. సాయి ప్రసాద్ వివరించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ శాఖ



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుత పరిస్థితులలో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు తరిగిపోతున్న భూగర్భ నీటి వనరులు, వర్షాభావ పరిస్థి తులు, విద్యుత్ సమస్య, కూలీల కొరత, వ్యవసాయ ఉత్పాదకాల ధరల పెరుగుదల వలన రైతులు పడుతున్న ఇబ్బందులను గురించి అదనపు సంపాల కులు జానిమియా వివరిస్తూ తీసుకోవాల్సి న జాగ్రత్తలను సూచించారు.




# పంట పొలాల్లో ఫార్మా కంపెనీలో ఏర్పాటు చేయరాదు

చిట్యాల, నవంబర్ 13, ప్రభాతవార్త

పచ్చని పంట పొలాల్లో ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేయరాదని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు. లగచర్ల గ్రామంలో అధికారులపై వారి వాహనాలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కొడంగల్ తో సహా ఏ ఇతర ప్రాంతాలైన రైతుల పచ్చని పొలంలో చిచ్చుపెట్టి వేలాది ఎకరాల భూములను ఫార్మా కంపెనీలకు ఇతర కంపెనీలకు కట్టబెట్టడాన్ని ఆయన తప్పు పట్టారు. దుగ్యాల మండలంలోని లకచర్ల, హకీంపేట, పోలేపల్లి, పులిచర్ల తండా, రోడ్డు బండ తండా తదితర గ్రామాల మొత్తం 1350 ఎకరాల భూమిని ఫార్మా కంపెనీలకు కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అందులో 54 ఎకరాల భూమి నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కు ప్రభుత్వం ఇచ్చిన భూములని వివరించారు. అందులో కేవలం 90 ఎకరాలు మాత్రం ప్రభుత్వ భూములు ఉన్నాయని తెలిపారు. ఎక్కడైనా సరే ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసే క్రమంలో పంటలు పండని బీడు భూములు మాత్రమే తీసుకోవాలని, జనావాసాలకు దూరంగా, ప్రభుత్వ భూములలో మాత్రమే ఫార్మ కంపెనీ ఏర్పాటు చేయాలని అన్నారు.

# దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నార్కట్‌పల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త

గ్రామంలో దొంగల భయం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని నార్కట్‌పల్లి పోలీసులు స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానిక సన్‌షైన్ కాలనీలో ఆదివారం రాత్రి దొంగతనం జరిగిన నేపధ్యంలో స్థానిక సిఐ నాగరాజు, ఎస్సై క్రాంతి కుమార్ లు సందర్శించి సిసి టివి ఫుటేజ్ ద్వారా దొంగలను పట్టుకోవడానికి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా ఇల్లు వదిలి పని మీద ఎక్కువ రోజులు వెళ్ళినట్లు అయితే అట్టి సమాచారాన్ని పోలీస్ స్టేషన్‌కు ఇవ్వాలని అన్నారు. గేటు బయట తాళం అంటేనే దొంగలకి గ్రీన్ సిగ్నల్‌గా భావిస్తారు కాబట్టి లోపలి వైపుకు తాళాలు వేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అసలే వివాహాది శుభకార్యాలతో పాటు కార్తీక మాసం సందర్భంగా తీర్థ యాత్రలకు కూడా వేళ్ళే సమయం కాబట్టి ఎక్కడికైనా వెళ్ళేముందు ఇంటిలోని విలువైన వెండి, బంగారం, నగదు వంటి వాటిని బ్యాంకులో కానీ తెలిసిన వారి వద్ద కానీ దాచి పెట్టాలని అన్నారు. వీలైనంతవరకు ఇంట్లో మరియు ఇంటి బయట సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని దీని వల్ల దొంగలు భయంతో చుట్టుప్రక్కల కూడా రారని అన్నారు. హైవేలకు దగ్గరగా కానీ, రైల్వే స్టేషన్, బస్ స్టేషన్‌లకు దగ్గరగా ఉండే కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలలో ఉండే ఇండ్లు వాచ్‌మెన్, మరియు సిసి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాలనీలలో గానీ గ్రామాలలో గానీ ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే అట్టి సమాచారాన్ని పోలీసులకు గానీ డయల్ 100కి గానీ సమాచారం అందించాలని, నేర నియంత్రణలోప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చెర్వుగట్టును సందర్శించిన అఘోరి

నార్కట్‌పల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త



గత కొంత కాలంగా అంతటా వైరల్ అవుతున్న అఘోరి మంగళవారం మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ఆరంభం నుండి ప్రతి నిత్యం అన్ని శైవ క్షేత్రాలను సందర్శించాలనే సంకల్పంతో నిర్వహిస్తున్న యాత్రలో భాగంగా మంగళవారం చెర్వుగట్టు క్షేత్రాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కాగా అఘోరి సందర్శన నేపధ్యంలో పోలీసులు, స్థానిక అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించారు. అఘోరి క్షేత్రానికి రానుందని తెలిసినంతనే తనను కలవడానికి భక్తులు తరలివచ్చారు. అందరూ తనను చూడాలని, తనతో మాట్లాడాలని, ఆశీస్సులను పొందడానికి పోటీపడ్డారు. శైవక్షేత్రాలను అభివృద్ధి పరచడంతో పాటు హిందువుల ఆలయాలలో ఉన్న దర్గాలను వెంటనే తొలగించడానికి ప్రత్నించాలని అన్నారు.

# కామినేని దంత వైద్య కళాశాలకు స్పెషల్ రికగ్నిషన్ అవార్డు

నార్కట్‌పల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త



ఢిల్లీలోని ఎయిమ్స్‌లో జరిగిన కార్యక్రమంలో భారత దేశంలో ఉన్న మొత్తం 138 దంత వైద్య కళాశాలలు పాల్గొనగా వాటిలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ స్థాయిలో దంత వైద్యం పట్ల పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు వినూత్న విధాలుగా ఓరల్ హైజీన్ సంబంధించిన క్యాంపులు, అవగాహన సదస్సులు, ర్యాలీలు మరియు విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి పూర్తి అవగాహన కల్పించినందుకు గుర్తింపుగా "స్పెషల్ రికగ్నిషన్" అవార్డు లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డా॥పి. మహేష్ తెలిపారు. ఢిల్లీ ఎయిమ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అత్యుత్తమ పురస్కారాన్ని అడిషనల్ డిడిజి డా॥ఎల్. స్వస్తి చరణ్, డైరెక్టర్ ఈ.ఎమ్.ఆర్., డైరెక్టర్ జనరల్ హెల్త్ సర్వీసెస్ డా॥అతుల్ గోయల్ చేతుల మీదుగా ప్రిన్సిపల్ డా॥పి. మహేష్ అందుకున్నారు. ఈ విజయం వేనుక మేనేజ్మెంట్ వారి సహాయ సహకారాలు, ఉపాధ్యాయుల విద్యార్థుల పట్టుదల మరియు కృషి ఉన్నాయని ఆయన అన్నారు.

# కులగణను పరిశీలించిన ఆర్‌డిఓ

నార్కట్‌పల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సకల జనుల సామాజిక ఆర్థిక సర్వే తీరును మంగళవారం మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో జిల్లా ఆర్‌డిఓ అధికారి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సర్వే విధులు నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లకు సహకరించి పూర్తి వివరాలను అందించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా సిబ్బంది ఆధార కార్డులను గానీ, ఓటిపిలను గానీ అడుగరని, ఆ విధంగా ఎవరైన తమ బ్యాంక్ అకౌంట్లను గానీ, ఓటిపిలను గానీ అడిగితే వెంటనే పోలీసులకు, గ్రామ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో మండల తహశిల్దార్ వెంకటేశ్వర్ రావు, ఆర్‌ఐ తరుణ్, ఎంపిడిఓ సుధాకర్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెరుచుల హోటల్‌లో యువతి హత్య

నిందితుడు పరారీ

**కేతేపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామ పరిధిలో జాతీయ రహదారి 65పైన ఉన్నటువంటి పల్లెరుచులు హోటల్‌లో రూప్సీ (35) అనే యువతి హత్య చేయబడిందని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి పల్లె రుచుల హోటల్‌లో పని చేయడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హష్వాపురం నుంచి రూప్సీ అనే యువతి పనికి కుదిరింది. తనతోపాటు మరో ఇద్దరు యువకులు పనికి కుదిరారు. ఈ క్రమంలో పల్లెరుచులు హోటల్ సిబ్బంది గదులలో వారు ఉంటున్నారు. మంగళవారం ఉదయం పనికి రాకపోవడంతో వారు నివాసం ఉండే గదికి వెళ్ళి పలకకపోవడంతో తలుపులు తెరిచి చూడగా ఆమె మృతి చెంది ఉన్నది. వెంటనే యాజమాన్యం వారు పోలీసులకు సమాచారం అందించారు. ఈ క్రమంలో హోటల్ పనిచేస్తున్న బన్నీగా పిలువబడే పెద్దముల్ల కోటేశ్వర్‌రావు లేకపోవడంతో యువతి హత్య గావించబడిందని నిందితుడు అయిన కోటేశ్వర్‌రావు పరారీలో ఉన్నాడని నిందితుడిని పోలీసులు వెతుకుతున్నారని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారని ఎస్ఐ శివతేజ తెలిపారు.



# ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

నార్కట్‌పల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త

కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమేశ్వరునికి పంచామృతా భిషేకములు, ప్రత్యేక అర్చన , హారతుల అనంతరం ఆలయ ప్రాంగణం లోని ఆంజనేయ స్వామి విగ్రహానికి వడమాల, తమలపాకుల పూజ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ దంపతులు, అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ దంపతులు, ధర్మకర్తలు గర్దాసు వెంకన్న, జెరిపోతుల పద్మ, తెల్పూరి సత్తమ్మ, భక్తులు జెరిపోతుల భరత్, దూదిమెట్ల స్రవంతి, పద్మ, వద్దెగోని నాగమణి, వేముల లక్ష్మి, అరుణ, బోయపల్లి భారతమ్మ, శైలజ, సుజాత, రజిత, మల్లెబోయిన శ్రీనివాస్ , లావణ్య, ఏళ్ళ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే సజావుగా సాగేలా చర్యలు చేపట్టాలి

### ఏన్యూమనేటర్ల సంఖ్య పెంచి క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గించాలి
### సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



**నల్లగొండ నవంబర్ 12 ప్రభాత వార్త** తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక ,ఆర్థిక, విద్య, ఉపాధి ,రాజకీయ ,కుల గణన సర్వేలో ఏన్యూమనేటర్ల కు ఎలాంటి ఆటంకాలు లేకుండా క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గిస్తూ సంఖ్య పెంచాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు మంగళవారం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక ఏన్యూమనేటర్ల 175 ఇండ్లు ఇచ్చిన సమయంలో చేయడం సాధ్యం కాని పరిస్థితి ఉందన్నారు. ప్రైమరీ స్కూల్ టీచర్స్ ,అంగన్వాడి, ఆశ, ఐకెపి వివో ఏ.ఆర్ పి, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బంది కి మాత్రమే డ్యూటీలు వేశారని, క్షేత్రస్థాయిలో ఏన్యూమనేటర్ల సంఖ్య పెంచి ఒత్తిడి తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఇంటికి 30 నుండి 40 నిమిషాలు సమయం పడుతుందని, ప్రతిరోజు 10 కుటుంబాలు, సెలవు రోజుల్లో 20 కుటుంబాలు సర్వే చేయాలని ఒత్తిడికి గురి చేయడం సరికాదని అన్నారు. మధ్యాహ్నం ఒంటిగంట వరకు పాఠశాల నిర్వహించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించిన తర్వాత మాత్రమే సర్వేకు వెళ్లాలంటూ ఆదేశాలిస్తున్నారని కానీ ఇది క్షేత్రస్థాయిలో అమలు సాధ్యం కావడం లేదని అన్నారు. అనారోగ్యం ఇతర కారణాలతో ఒకరోజు సర్వేలో పాల్గొనక పోయిన షోకాజు నోటీసులు ఇస్తామంటూ బెదిరిస్తూ ఆందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేకు ప్రతి కుటుంబానికి ఎంత రెమ్యునరేషన్ ఇస్తారో వెల్లడించాలని కోరారు. సర్వేకు ప్రజలందరూ సహకరించేలా ప్రభుత్వం విస్తృత ప్రచారం చేయాలని కోరారు. కొందరు వివరాలు చెప్పుకోవడానికి నిరాకరిస్తున్నారని మరికొందరు ఏన్యూమనేటర్ల ను అవమానిస్తున్నారని తెలిపారు. మరోవైపు కొందరు నేతలు సర్వేకు వచ్చిన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ హామీలపై నిలదీయాలంటూ ప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితులను ఎదురుకోవడానికి ఏన్యూమనేటర్ల కు ప్రభుత్వం తగిన ప్రోత్సహం కల్పించాలని సూచించారు. వ్యవసాయ పనుల సీజన్, పండుగలు, పెళ్లిళ్లు ఎక్కువగా ఉన్నందున అదనంగా హై స్కూల్ టీచర్ల ను,కొద్ది మంది మాత్రమే ఆశ అంగన్వాడి వివో ఏ ఆర్పీలకు మాత్రమే డ్యూటీలు వేశారని మిగతా వారికి కూడా డ్యూటీలు వేసి ఏన్యూమనేటర్ల ను పెంచి ప్రతి ఒక్కరికి 100 ఇండ్లకు మాత్రమే సర్వే చేసే విధంగా సంఖ్యను పెంచి క్షేత్రస్థాయిలో ఒత్తిడి తగ్గించి సమగ్ర సర్వే సాఫీగా జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీ నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### : జిల్లా కలెక్టర్






**హాలియా ప్రభాతవార్త,నవంబర్ 12:** రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం హాలియా వ్యవసాయ మార్కెట్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలో 68,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని మొత్తం 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో సన్నధాన్యం కోసం 80 కేంద్రాలు ఏర్పాటు చేశామని ప్రభుత్వం ఏర్పాటుచేసిన సన్నధాన్యం కొనుగోలు కేంద్రాలో మద్దతు ధరతో పాటు రైతులకు 500 బోనస్ కూడా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ధాన్యం కొన్న వెంటనే ఇప్పటికే 20 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. రైతులు మధ్య దళారీలను నమ్మి మోసపోవద్దని, మిల్లుల వద్ద ఎమ్ ఎస్ పి కంటే తక్కువ కొనుగోలు చేయొద్దని హెచ్చరించారు. సన్న ధాన్యం పండించిన రైతులు మద్దతు ధర కంటే తక్కువ వస్తుందనుకుంటే ఎఫ్ ఏ క్యూ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో పోసి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పదు అన్నారు. అదేవిధంగా హాలియా పరిధిలో కోతలు ఎప్పుడు పూర్తవుతాయని, రైతులు ప్రైవేటు మిల్లులు, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకు వెళ్తున్నారా, ఈ ప్రాంతంలో ఏ రకం ధాన్యం ఎక్కువగా పండుతుందని జిల్లా కలెక్టర్ అడగ్గా ఈ ప్రాంతంలో సన్నధాన్యం ఎక్కువగా పండుతుందని, డిసెంబర్ 15 నాటికీ కోతలు పూర్తవుతాయని, ప్రైవేటు మిల్లులకు కూడా రైతులు ధాన్యాన్ని తీసుకువెళ్తారని హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి, రైతులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. మహేంద్ర రకం దాన్యం త్వరగా తేమ శాతం తగ్గడం లేదని, ధాన్యం ఉత్పత్తి తక్కువగా వస్తున్నదని, అందువల్ల ఈ విషయంపై ఒక నిర్ణయం తీసుకోవాలని మార్కెట్ కమిటీ ఛైర్మన్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా మార్కెట్లో అదనపు గోదాములు నిర్మించాలని మార్కెట్ ఛైర్మన్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ హాలియా మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వ ను తనిఖీ చేశారు. ఆరవ వార్డు లో 95 గృహాలకు గాను, ఇప్పటివరకు 34 గృహాల సర్వే పూర్తి చేయడం జరిగిందని ఎన్యుమరేటర్ కృష్ణవేణి జిల్లా కలెక్టర్ కు తెలుపగా , సర్వే తీరును పరిశీలించిన అనంతరం ఆమె సంతృప్తి వ్యక్తం చేసి సర్వే బాగా చేస్తున్నారని అభినందించారు. ఆమె వెంట డిఎస్ఓ వెంకటేశ్వర్లు, మార్కెట్ ఛైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి , మిల్లర్స్ చిట్టిప్రోలు యాదగిరి, నాయకులు కాకునూరి నారాయణ గౌడ్, నాగిరెడ్డి, తహసిల్దార్ రఘు, కమిషనర్ రామ్ దుర్గా రెడ్డి, ఏవో సరిత,ట్ర , సీఈఓ సత్యం, మార్కెట్ సిబ్బంది రైతులు , తదితరులు ఉన్నారు.


# దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డిఆర్డిఏ (డిపీఎం)మోహన్ రెడ్డి

*మాడుగులపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త :*

మాడుగులపల్లి మండలంలోని గారకుంటపాలెంలో పీపీసీ ప్యాడి ప్రొక్యూర్మెంట్ సెంటర్ని సందర్శించి న డిఆర్డిఏ డీపీఎం (ఎస్ఎస్) మోహన్రెడ్డి మాడ్గులపల్లి ఏపీఎం బాషపాక చంద్రశేఖర్లు సందర్శించి బుక్స్ వెరిఫై చేసి ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు, ఎఫ్ఏక్యూ ప్రకారం ఉన్నటువంటి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని చెప్పడం జరిగింది. అన్లోడ్ అయిన ధాన్యానికి సంబంధించి, సంబందిత మిల్లుల నుండి ట్రక్ షీట్స్ తీసుకొచ్చి ట్యాబ్ ఎంట్రీ కంప్లీట్ చేసి బిల్స్ పెట్టాలని తెలియజేయడం జరిగింది. మంగళవారం నాటి వరకు ఈ పీపీసీలో, 2192 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని,ధాన్యం లోడ్ వేయగా ఒక వేళ స్టాక్ మిగిలితే అట్టి ధాన్యం బస్తాలను తార్పలిన్తో భద్రపర్చుకోవాలని తెలియజేయడం జరిగిందన్నారు,ఈసందర్బంగా ఏపీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం కల్పించిన ,దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సీసీలు స్వాగత్రావు, మార్కెటింగ్ ఎస్సిఆర్పి నాగలక్ష్మి, విఓఏ సోమయ్య కొనుగోలు కమిటీ సభ్యులు శివలీల, ట్యాబ్ ఆపరేటర్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్

*కొండమల్లేపల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పెండ్లిపాకల గ్రామంలో రైతుల కోసం ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ జె. శ్రీనివాస్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తేమశాతం తక్కువగా ఉండేటట్లు చూసుకోవాలని, తాలు లేని వరి ధాన్యాన్ని తీసుకురావాలని, తేమశాతం వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు లోడ్ చేసి పంపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు.రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రాలతో పాటు మిల్లుల వద్ద ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ వెంటవెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు.విధుల పట్ల అలసత్వం వహిస్తే శాఖపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.వారి వెంట డిటిసిఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి జానకిరాములు, సీఈఓ పల్లా తిరుపతిరెడ్డి, ఏఈఓ మాధురి, సెంటర్ ఇన్చార్జ్ నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు

*మునగాల, నవంబర్ 12 ప్రభాతవార్త*



మండల పరిధిలోని బారాకత్ గూడెం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నధాన్యానికి మద్దతు ధర తో పాటు 500 రూపాయల బోనస్ను కూడా ప్రభుత్వం ఇస్తుందని ఇస్తుందని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ధాన్యం కొనుగోలులో దళారుల్ని నమ్మవద్దని అన్నారు. రైతులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారుల మీదేనని నిర్వాహకుల కు సూచించారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కోదాడ ఆర్డిఓ సూర్య నారాయణ, తాసిల్దార్ ఆంజనేయులు, ఎండిఓ రమేష్ దీన్ దయాల్, వ్యవసాయ అధికారి రాజు,ఆర్ ఐ రామారావు,సీఈవో బసవయ్య తో పాటు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా కార్యాచరణ ఏర్పాటు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు

*భువనగిరి రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖాధికారి అధ్యక్షతన మండల విద్యాధికారులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ళు, కేజీబీవీ ప్రత్యేక అధికారులకు మంగళవారం జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు ఐఏఎస్ పాల్గొని మార్చి 2025 లో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచే విధంగా ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కే సత్యనారాయణ మాట్లాడుతూ డిసెంబర్ 4వ తేదీ నిర్వహించబడే నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని, పాఠశాలల్లో నిర్వహించబడే వివిధ కార్యక్రమాల గురించి ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట రాజయ్య, జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్ ప్రశాంత్ రెడ్డి, డిసిఈబి సెక్రెటరీ పాండు నాయక్, సహాయ పరీక్షల కమిషనర్ కే రఘురాంరెడ్డి, సమగ్ర శిక్షా కోఆర్డినేటర్లు శ్రీనివాసులు, పి లింగారెడ్డి, శ్రీహరి అయ్యంగార్, రాధ, నరహరి, మండల విద్యాధికారులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# ట్రావెల్స్ కు స్కూల్ బస్సులు నడుపుతున్నారని రవాణాశాఖ అధికారికి ఫిర్యాదు

*భువనగిరి, నవంబర్ 12 ప్రభాతవార్త*

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు స్కూల్ బస్సులను ట్రావెల్స్కు వినియోగిస్తున్నారని ట్రావెల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అంబటి సుధాకర్ ఆరోపించారు.మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారం గ్రామంలోని జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రావెల్స్ యజమాన్యాలు దొరికిన చోటల్లా అప్పులు చేసి అద్దెకు ట్రావెల్స్ బస్సులను తీసుకొచ్చి జీవన పోరాటం సాగిస్తున్నామని, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు దొడ్డి దారిన ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ట్రావెల్స్కు వాహనాలను నడుపుతున్నారని జిల్లా రవాణా శాఖ అధికారికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాంట్రాక్టు క్యారియర్ సీటుకు ఒక్కదానికి రూ.1000 నుంచి 1200 రూపాయల చొప్పున 41 సీట్ల బస్సుకు 44,800 మూడు నెలకు ఒక్కసారి ప్రభుత్వానికి టాక్సి చెల్లిస్తున్నామన్నారు. ఇన్సూరెన్స్ పేరిట వేలాది రూపాయలను బీమా కంపెనీలకు చెల్లిస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నామని జిల్లా రవాణా శాఖ అధికారికి ఇచ్చిన వినతిలో వారుఆవేదనను వ్యక్తం చేశారు. ప్రధానంగా భువనగిరి మండల కేంద్రంతో పాటు తుర్కపల్లి మండలం మాదాపురం, భువనగిరి బీబీనగర్ మండలాల్లో గల ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు తమ స్కూలు ట్రావెల్స్ తరహా లోనే వాహనాలను నడుపుతూ నిబంధనలను విస్మరిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారిని కోరారు. తమ జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రైవేటు పాఠశాల యజమాన్యలపై త్వరలో రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ కు తమ గోడును లిఖితపూర్వకంగా విన్నవించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ ట్రావెల్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కంచర్ల వెంకట జంగారెడ్డి, తుర్కపల్లి మండల ట్రావెల్స్ యూనియన్ అధ్యక్షుడు పెండెం రవి, సభ్యులు మాదగాని నరసింహ, కున్నోజు నరసింహ చారి ,పన్నాల మల్లారెడ్డి, సుడిగు హేమంత్ రెడ్డి, సురకంటి కర్ణాకర్ రెడ్డి, బొల్లెపల్లి సతీష్ రెడ్డి, భోగ శేఖర్, నమిలి గణేష్, పద్మ శరత్ తదితరులు పాల్గొన్నారు



# అయ్యప్ప స్వామి ఆలయంలో 19వ మండల పూజ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బ్రోచర్ ఆవిష్కరణ

*భువనగిరి రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త :*

భువనగిరి పట్టణం శబరినగర్ లోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో మంగళవారం మండల పూజ మహోత్సవ కార్యక్రమాల బ్రోచర్ ను ఆలయ కమిటీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి గుడి ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చైర్మన్ అయిత రాములు , అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. భువనగిరి పట్టణంలో గత 19 సంవత్సరాలుగా శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. అందులో భాగంగానే ఈ సంవత్సరం నవంబర్ 16 నుండి 14 జనవరి 2025 వరకు అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం, దేవాలయంలో జరిగే నిత్య పూజలు గణపతి హోమం , నవాభిషేకములు , అష్టాదశ కలశాభిషేకం , వస్త్రాలంకరణ , పుష్పాలంకరణ , గోపూజ , పడిపూజ, పల్లకి సేవ అనంతరం హరివరాసనం వంటి కార్యక్రమాలు ఆలయ అర్చకులు బి. కృష్ణ కుమార్ శర్మ, కేరళ రాష్ట్ర శబరిమల ఆలయ పూజారి రాజీవ్ నంబూద్రి ఆధ్వర్యంలో 40 రోజులపాటు స్వామి వారి పూజలు నిర్వహించబడును. నవంబర్ 16 శనివారం రోజు గణపతి హోమం , ఓంకార ధ్వజారోహణం , మండలకాల హోమగుండ ఆవిర్భావం , ధ్వజ పూజ , గోపూజ మరియు సుదర్శన హోమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పూజా కార్యక్రమాలలో తిరుపతి వాస్తవ్యులు డాక్టర్ చంద్రమోళి గురు స్వామి తనయుడు సి వెంకటేశ్వర శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో పంబ ఆరట్టు మహోత్సవంలో శబరిమల ఆలయంలో పంబ ఆరట్టు నిర్వహించే సమయంలో గరుడ పక్షులు ఏ విధంగానైతే సంచరిస్తాయో అదేవిధంగా భువనగిరి పట్టణంలో నిర్వహించే పంబా ఆరట్టు కార్యక్రమంలో గరుడ పక్షులు రావడం గొప్ప విశేషం అని తెలిపారు..నేటి కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం ఈ సంవత్సరం 1246 జంటలతో స్వామివారి, మూల విరాట్ కు కలశాలతో స్వయంగా జంటల సహస్రాలతో అభిషేక నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డిడి సత్యం, కోశాధికారి ఘటని, ఆర్గనైజింగ్ కార్యదర్శి చీకటిమల్ల రాములు, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, పిఆర్వో పాలకుర్తి వేణుమాధవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.







# జూనియర్ కళాశాల ప్రాంగణంలో క్షుద్ర పూజలు. ఆందోళనలో కాలేజీ విద్యార్థులు, సిబ్బంది.

*మోత్కూ రు, నవంబర్ 12 ప్రభాత వార్త..*

మోత్కూరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించిన సంఘట నమం





గళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తితే కళాశాల ముందు క్షుద్ర పూజలు చేసి నల్ల కోడి తలకాయ ,నిమ్మకాయలు ,కోడిగుడ్లు ,పచ్చిమిరపకాయలు, పసుపు, కుంకుమలను వేసి ఉండటంతో ఆ రోడ్డు గుండా వచ్చే వివిధ గ్రామాల ప్రజలు,కళాశాల విద్యార్థిని విద్యార్థులు మంగళవారం కళాశాలకు రాగానే తీవ్ర భయాందోళనకు గురయ్యారు . సంఘటన వివరాలను తెలుసుకొని హుటాహుటిన మోత్కూర్ పోలీసులు కళాశాలకు చేరుకొని ఇది ఆకతాయి లు చేసిన పనేన్నారు. కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని విద్యార్థులు, కళాశాల సిబ్బంది ఆందోళన వ్యక్తం చేశారు.

# సైబర్ నేరల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ సైదులు

*గుండాల ,నవంబర్ 12 ప్రభాత వా ర్త*

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు గుండాల ఎస్.ఐ బి .సైదులు మంగళవారం ప్రజలకు సైబర్ నేరల పట్ల అవగాహన



కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఈ మధ్యకాలంలో కూర్చున్న చోటనే పనిచేయకుండా డబ్బులు సంపాదించాలని, దొంగతనం చేయకుండా తెలివిగా దొంగతనాలు పాల్పడుతున్నారని, వీటి పై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేయడం, ఓటీపీ నెంబర్ చెప్పమనడం, మీ బంధువులు ఆపదలో ఉన్నారని, డబ్బులు పంపియండని చెప్పడం, సంబంధించి అధికారులము మాట్లాడుతున్నాం, మీ వచ్చిన ఫోన్ నెంబర్ కు వచ్చినఓటిపి చెప్పండని మీకు సహాయం చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ కు మీ యొక్క వ్యక్తిగత వివరాలు చెప్పొద్దని ఎస్ఐ అవగాహన కలిగించారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

*అడ్డగూడూరు, నవంబర్ 11 ప్రభాత వార్త:*

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని తహశీల్దార్ శేషగిరిరావు ఐకెపి నిర్వాహకులకు సూచించారు. మంగళవారం చౌల్లరామారం, ధర్మారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని తేమశాతం లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. తేమశాతం అనుకూలంగా ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి బస్తాలను మిల్లర్లకు తరలించాలన్నారు. అనంతరం పట్టణ కేంద్రంలోనీ సాయి శ్రీనివాస రైస్ మిల్లును సందర్శించి మిల్లు వద్ద తరుగు పేరుతో ఎలాంటి కోతలు విధించవద్దని ఆదేశించారు.. ఆయన వెంట ఏవో పాండురంగ చారి, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏఈఓ దయాకర్, ఆర్ఐ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో..మధ్యాహ్న భోజనం మెనూ రేటు పెంచాలని వినతి

*మిర్యాలగూడ, నవంబర్ 12 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో అనేక పోరాటాలు నిర్వహించిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం హాస్టళ్లలో విద్యనభ్యసించే విద్యార్థులకు మెస్‌చార్జీలనుపెంచిందని, మెస్‌చార్జీలు పెరగడం ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమేనని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్,ఖమ్మంపాటి శంకర్‌లు అన్నారు.మంగళవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్‌కమిటి అధ్వర్యంలో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుధర్నా నిర్వహించిన అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నపేద విద్యార్థుల మధ్యాహ్న భోజనం మెనూ రేటు పెంచాలని,ప్రైమరీ విద్యార్థులకు రూ.4.97 పైసలతో 6,7,8 తరగతుల విద్యార్థులకు రూ.7.45 పైసలతో 9,10 తరగతుల విద్యార్థులకు రూ.9.95 పైసలతో భోజనాన్ని అందిస్తున్నారన్నారు.తక్షణమే పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపించకుండా మధ్యాహ్న భోజనం



మెనూను పెంచాలని కోరారు. తక్షణమేవిద్యాసంస్థలో ఉన్న సమస్యలను ప్రభుత్వ విద్యాధికారులు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కుర్రా సైదానాయక్, రమేష్, జగన్, న్యూమన్, వీరన్న, దత్తు, అఖిల్, బన్నీ, రమేష్, గణేష్,ప్రసన్న, కవిత, కావ్య, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన రాజపేట

*నవంబర్ 12 ప్రభాతవార్త*

వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడిని నిరసిస్తూ మంగళవారం రాజాపేట తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ దామోదర్, ఉద్యోగులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దామోదర్ మాట్లాడుతూ కలెక్టర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.



## మేళ్లచెరువులో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన తహసిల్దార్ జ్యోతి

*మేళ్లచెరువు నవంబర్ 12 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను నమోదు చేసే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేనుతహసిల్దార్ జ్యోతి పరిశీలించారు. ప్రతి కుటుంబం వారు నిజమైన సమాచారంను ఎన్యుమరేటర్లకు అందజేయాలని కోరారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన సమాచా రమును తప్పులు, పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని ఎన్యుమరేట్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ మహ్మద్ మోషన్‌బాబా, గ్రామ పంచాయితీ కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ఫరీద్‌తోపాటు ఎన్యుమరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

*తుర్కపల్లి ,నవంబర్ 12 ప్రభాతవార్త*

ˉ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తాసిల్దార్ గుగులోతు దేశ నాయక్ అన్నారు మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులపై చేయి చేసుకోవడం చాలా బాధాకరమని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న ఉద్యోగులపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కల్పన, ఆర్ ఐ లు మహమ్మద్ జహంగీర్ ,రఘు రామారావు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు



## సర్వారం పాఠశాలను పరిశీలిస్తున్న మండల విద్యాధికారి చత్రునాయక్

*గరిడేపల్లి, నవంబర్ 12, ప్రభాతవార్త :*



గరిడేపల్లి మండల పరిధిలోని సర్వారం ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి చత్రునాయక్ సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫౌండేషన్ ఆఫ్ లాంగ్వేజి నెమరీకల్స్ మోడల్ విషయ బోధనపై ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్న తీరును పరిశీలించారు. దాతలు అందించిన టీవీ, వాటర్ ఫిల్టర్, వాటర్ ట్యాప్ లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేకల రాజారావు, ఉపాధ్యాయులు సైదులు , కె వెంకటేశ్వర్లు. గోవిందు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి పగిడి జీడయ్యయాదవ్

*మిర్యాలగూడ, నవంబర్ 12 ప్రభాతవార్త*



ఈనెల 16న రాష్ట్ర వ్యాప్తంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అర్.కృష్ణయ్య పిలుపు మేరకు తెలంగాణ వ్యాప్తంగానిర్వహిస్తున్న కలెక్టరేట్ల ముట్టడికి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్‌పగిడి జీడయ్యయాదవ్ అన్నారు. మంగళవారం స్థానికంగా అయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు .ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ విద్యార్థుల మెస్‌చార్జీలను పెంచినందుకు సిఎం రేవంత్‌రెడ్డికి, అర్.కృషయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్, సతీష్, రాజు, సైదయ్య, మహేష్, వెంకన్న,ప్రసన్న, నాగేశ్వర్‌రావు, జానీ, గోపి, క్రాంతి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండ్ చాంపియన్‌షిప్ బంగారు పతకం

*మిర్యాలగూడ, నవంబర్ 12 ప్రభాతవార్త*



మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని విధిశా జిల్లాలో ఈనెల 9 నుండి 12 వరకు జరిగిన 68 టైక్వాండ్ చాంపియన్‌షిప్ నేషనల్ స్కూల్ పోటీలలో మిర్యాల గూడ పట్టణంలోని అశోక్‌నగ ర్‌కు చ ˇ జువేరా ఖుల్సుమ్ బంగారు పతకం సాధించాడు. అండర్-12 టైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలలోతెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిద్యం వహించి పతకం సాధించాడు. ఈ పోటీలలో మొదటి సారి నల్లగొండ జిల్లాకు బంగారు పతకంరావడం పట్ల కోచ్ యూనిస్‌మాలిక్ అభినందనలు తెలిపారు. జునేరా ఖుల్సుమ్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు.బంగారు పతకం సాధించం పట్ల తల్లిదండ్రులు సాధిక్‌అలీఫర్హానాబేగంలు సంతోషం వ్యక్తం చేశారు.

## సత్యనారాయణ స్వామి వ్రతాలు.

*రాజాపేట, నవంబర్ 12 ప్రభాతవార్త*

రాజాపేట మండలం సింగారం గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాల యం ఆవరణలో కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం సామూహిక సత్యనా రాయణ స్వామి వ్రత పూజలు నిర్వ హించారు. ఆలయ చైర్మన్ చెన్నూరి చంద్రశేఖర్, సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఆలయ అర్చకులు మామిడాల రోహితాచార్యులు వ్రత పూజలు నిర్వహించగా, సుమారు 50 జంటలు పూజలో పాల్గొన్నారు. కార్తీక మాసంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు నిర్వహించడం వల్ల కలిగే ప్రయోజనాలను అర్చక స్వాములు వివరించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది



# ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్... తేజస్ నంద లాల్ పవార్

*తుంగతుర్తి. నవంబర్ 12. ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోళ్లలో వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగు పెల్లి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. రైతులు తాము పండించిన పంటను వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలన్నారు రైతులు పండించినప్రతి ధాన్యపు గింజలను.ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని అన్నారు రైతులుదళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా



చూసుకోవాలని కోరారు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను కల్పిస్తుందని అన్నారుఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2300 చెల్లించి కొనుగోలు చేస్తుందని అన్నారు అలాగే సన్న వడ్లకు ప్రభుత్వం500 బోనస్ ఇస్తుందని అన్నారు ధాన్యం కొనుగోలు సెంటర్లలో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని అన్నారు రైతులు ఐకెపి సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానందం. ఏపీఎం రాంబాబు. సీసీ గడ్డం యాదగిరి. తో పాటు ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# స్వామివారికి రుద్ర హోమం

*మోతె.. నవంబర్12, ప్రభాతవార్త.*

.మండలంలోని ఉర్లుగొండ గ్రామంలో నాగులబండ గుట్టపై నిర్మించిన శ్రీ పార్వతీ సమేత నాగలింగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా రెండవ రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవత పూజలు, దేవత హోమాలు, ధాన్యాధివాసం, రుద్ర హోమం, పుష్పాదివాసం, మంత్రపుష్పం, నవగ్రహ విగ్రహాల అభిషేకం వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు . బుధవారం విగ్రహ ప్రతిష్ట తో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించడం జరుగుతుందని , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని



స్వామివారి కృపని పొంది, తీర్థ ప్రసాదం స్వీకరించాలని ఆలయ చైర్మన్ కొండపల్లి గోపాల్ రెడ్డి తెలిపారు. శేఖర్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి ,మామిడి వెంకటేశ్వర్లు, పులి ఈదయ్య , భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

*.నాగారం నవంబర్ 12*

ధర్మ సమాజ పార్టీ రాష్ట్ర అధినాయకుడు విశారదన్ మహారాజు తలపెట్టిన 15 వేల కిలోమీటర్ల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ చిప్పలపల్లి నాగార్జున మహారాజ్ కోరారు. మంగళవారం నాగారం మండల పరిధిలోని ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులను ఉద్యోగస్తులను కలిసి కరపత్రలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2025 జనవరి 5 వ తారీఖున విద్య వైద్యం ఉపాధి భూమి ఇల్లు అనే ఐదు అంశాల సాధన లక్ష్యంగా పాదయాత్రను మొదలు పెట్టినట్లు తెలిపారు. మహా పాదయాత్రలో అన్ని సంఘాల నాయకులు విద్యావంతులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ జిల్లా నాయకులు డి.విజయరామరాజు మహారాజ్ చిప్పలపల్లి సందీప్ మహారాజ్ మందుల సాయి మహారాజ్ తదితరులు పాల్గొన్నారు

# తొండ ఐకెపి కేంద్రాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్.

*తిరుమలగిరి నవంబర్ 12 ప్రభాతవార్త*



తొండ ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ నరసింహారావు మంగళవారం పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా వడ్ల కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని సూచించారు ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట్ రెడ్డి సిసి ఇద్దరు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అదుపుతప్పి ఇసుక ట్రాక్టర్ బోల్తా తప్పిన ప్రమాదం

*మోతె.. నవంబర్12, ప్రభాతవార్త..*



అధిక వేగంతో వస్తున్న ఇసుక ట్రాక్టర్ మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా కొట్టిన సంఘటన మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానిక తెలిపిన వివరాల ప్రకారం తుమ్మ గూడెం నుండి ఇసుక ట్రాక్టర్ అతివేగంతో రావడంతో నరసింహపురం సమీపంలోని మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా కొట్టింది. డ్రైవర్ చాకచక్యం గా దూకడంతో ప్రాణాపాయం తప్పింది

# శ్రీపంచముఖ ఆంజనేయస్వామివారి సన్నిధిన ఘనంగా కార్తీక దీపోత్సవం

*మేళ్లచెరువు నవంబర్ 12 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామివారి ఆలయంలో మంగళవారం కార్తీక మాసోత్స వాల కార్యక్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వం, దీప ప్రార్థనలు, ఆకాశ దీ పోత్స వములు, హనుమా చాలీసా పారాయణములు, దైవ నామస్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘ నంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

*మద్దిరాల /నవంబర్ 12:ప్రభాత వార్త :*



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. మంగళవారం నాడు మండల కేంద్రంలోని ఎమ్మెస్ ధాన్యం కొనుగోలు కేంద్రం, రెడ్డిగూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని ప్రతి రైతు వడ్లను ఆరబెట్టుకుని తూర్పుపాలు పట్టుకొని కాంటలు వేయించుకోవాలని సూచించారు రైతులకు ఎలాంటి అవకతవకలు జరిగినట్లయితే కొనుగోలు కమిటీల మీద కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.డిఆర్డిఓ అప్పారావు, ఆర్డీవో వేణు మాధవరావు, తాసిల్దార్ అమిన్ సింగ్, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఏపిఎం మైసయ్య, సిసి నాగార్జున రెడ్డి రైతులు, కొనుగోలు కమిటీ, వివో ఏలు పాల్గొన్నారు

# గురుకులంలో నీళ్ల చారు

*తుంగతుర్తి. నవంబర్ 12. ప్రభాత వార్త*

మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులకు వడ్డించే భోజనంలో పురుగులు రాళ్లు వస్తున్నాయని దీ నీతో ఇన్చార్జి ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు చేసిన విద్యార్థిని చితక బాదాడు ఈ విషయమై విద్యార్థి తండ్రి గుగులోతు భాస్కర్ పాఠశాలకు వచ్చి ప్రిన్సిపాల్ ను నా కొడుకును ఎందుకు కొట్టారని అడిగిన సమాధానం ఇవ్వకపో డంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు మంగళవారం రోజు ఎస్సై రుద్ర క్రాంతి విచారణ కోసం గురుకుల పాఠశాలకు వెళ్లారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టవలసి ఉండగా విద్యార్థులకు సరిపడా భోజనం పెట్టడం లేదని విద్యార్థులు చెప్తున్నారు అలాగే కుళ్ళిన కూరగాయల తో చాలీచాలని కూరలు పెడుతున్నారని విద్యార్థులకు సరిపడా పాలు మజ్జిగ పోయటం లేదని రోజు నీళ్ల చారు పోస్తున్నారని విద్యార్థులు తెలిపారు విద్యార్థుల భోజనాన్ని పరిశీలించగా ప్రతి విద్యార్థి భోజనంలో పురుగులు వస్తున్నాయి రాళ్లు కూడా వస్తున్నాయి తొమ్మిదో తరగతి పదో తరగతి విద్యార్థులకు భోజనం రావడానికి లేట్ అవ్వడంతో భోజనం సరిపోకపోతే వండి పెట్టడం లేదని వండిపెట్టిన గింజలు గింజలు గా ఉంటుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు కోడిగుడ్లు కూడా పెట్టడం లేదని ఒకవేళ అవి పెట్టినా కూడా నాసిరకం గుడ్లు పెడుతున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు




# ఆంజనేయ స్వామికి ఇత్తడి కవచం బహుకరణ

*నాగారం నవంబర్ 12 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహానికి ఇత్తడి కవచం ను శివా లయంలోని శివ లింగానికి నాగ కవచం ను అంబటి వీరస్వామి రాజమ్మ దంపతులు బహుకరిం చారు.వీటి విలువ సుమారు 50000 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా కార్తీక మాసం ను పురస్కరించుకొని ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాశీ లక్ష్మణ శర్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మహిళ ఆరోగ్య కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*. . నూతనకల్.. నవంబర్ 12 ప్రభాతవార్త.*



. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ కోటాచలం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మంగళవారం నిర్వహించే మహిళ ఆరోగ్య కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, ప్రసూతి గదిని,ఫార్మసీ ని, పరిశీలించి చూశారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడారు.ఆరోగ్య సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని,ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు తగిన పరీక్షలను నిర్వహించి సంబంధిత మందులను అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కీసర ఆశ్రిత రెడ్డి, సిహెచ్ఓ చరన్ నాయక్, హెచ్ ఎస్ చిన్ని, హెచ్ ఎన్ తారమ్మ,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలి

*నూతనకల్.. నవంబర్ 12 ప్రభాతవార్త..*



. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని సూర్యాపేట ఆర్డిఓ ఆర్ వేణు మాధవరావు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ దాన్యం పోసిన రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు అధికారులు చూడాలని అన్నారు అనంతరం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణను అధికారులను అడిగి తెలుసుకున్నారు సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ అప్పారావు ఎమ్మార్వో శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఏపిఎం రమణాకర్ సీసీలు ముత్తయ్య నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలి

*మోతె.. నవంబర్12, ప్రభాత వార్త..*

ఈనెల 18 తారీఖు నుండి 23 వరకు కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే రిలే నిరాహార దీక్ష ను జయప్రదం చేయాలని వి హెచ్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు అన్నారు .మంగళవారం మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామం లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొనీ మాట్లాడుతూ పెన్షన్ పెంచుతామని నమ్మించి 11 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటివరకు పెన్షన్ ఇవ్వడం లేదనీ కావున ఈనెల 18 నుండి 23 వరకు కలెక్టర్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు, ఈ నెల 26 న హైదరాబాదులో మహా గర్జన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు నూక పెంగు గురవయ్య, దున్న పోతుల కార్తీక్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యాతాకుల యల్లయ్య, పి హెచ్ పి ఎస్ గ్రామ నాయకులు యాతాకుల ఉపేందర్,దుశర్ల రాంబాయమ్మ, రాచకొండ అనసూయ, కటికం దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం విక్రయ దుకాణాలను తొలగించాలి

*ఆలేరు నవంబర్ 12 ప్రభాతవార్త*

గ్రామాలలో ఏరులై పారుతున్న అక్రమ మద్యం విక్రయ దుకాణాలను తొలగించాలని బిజెపి ఆలేరు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయంలో సిఐ దీపికకు అక్రమ మద్యం దుకాణాలను తొలగించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. తక్షణమే అనుమతి లేని మద్యం విక్రయ దుకాణాలను, బెల్ట్ షాప్ నిర్వాహకులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బెల్ట్ షాపులను తొలగించకపోతే రానున్న రోజుల్లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచి సంబంధిత అధికారుల కార్యాలయం ముందు ధర్నాలు రాస్తారోకో నిర్వహించి బెల్టు షాపులను పూర్తిగా తొలగించే విధంగా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు శ్రీనివాస్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మి



బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తెరల శంకర్, మాస పేట రాజు , కంటి రవి, రాజు శక్తి కేంద్రం ఇంచార్జ్ వడ్డేపల్లి కిషన్ మండల నాయకులు కటికె వెంకటేష్, భాస్కర్, బైరి మహేందర్ గడ్డం సందీప్ స్వామి శ్యామల శ్రీకాంత్ కృష్ణమూర్తి సారయ్య , కాంద్రాజు శ్రీనివాస్ గిరబోయిన పరుశరాములు కొత్తపెల్లి శివ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలిజిల్లా

*ఆలేరు నవంబర్ 12 ప్రభాత వార్త..*

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు మండలం పరిధిలోని ఏఎం సి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , కొల్లూరు గ్రామంలోని పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ధాన్యమును ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్మకం జరిపి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులు పండించిన ధాన్యం యొక్క తేమ శాతం పరిశీలించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం తేమ శాతం చూడాలన్నారు, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రానికి తేవాలని ఆయన అన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులోకి తరలించేలా చూసుకోవాలని కేంద్రం



నిర్వాహకులకు. సూచించారు. కొనుగోలు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని రికార్డులలో రైతుల వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు తహసిల్దార్ అంజిరెడ్డి,పి ఏ సి ఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్, ఎం ఏ ఓ శ్రీనివాస్ రెడ్డి, వస్పరి స్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం గుట్టురట్టు

**-ఏకంగా 24 టన్నుల పీడీఎస్ బియ్యం పట్టివేత**

**-విస్మయానికి గురైన వలిగొండ ప్రజానీకం**

**-ఇంత భారీ ఎత్తున పట్టుబడడం ఇదే మొదటిసారి**

*వలిగొండ, ప్రభాతవార్త :*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయాల్సి న బియ్యం తిరిగి వ్యాపారుల చెంతకు చేరుతున్నాయనడానికి నిలువెత్తు నిదర్శనం మంగళవారం వలిగొండ మండలంలో చోటు చేసుకున్న ఘటననే. ఒకటి, రెండు కాదు ఏకంగా భారీ మొత్తంగా 24 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామ శివారులో వీరాంజనేయ రైస్ మిల్లులో నిల్వ ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు భువనగిరి, వలిగొండ పోలీసులు వల పన్ని పట్టుకోవడం జరిగింది. పేదలకు అంఇంచాల్సి న బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన రైస్‌మిల్లును సీజ్ చేసి యజమాని పంతంగి రాజు పై 346/2024, యూ/ఎస్ 318 (4), 111



బీఎన్ఎస్ ఆర్/డబ్ల్యూ 3(5), బీఎన్ఎస్ సెక్షన్ 7 కింద కేసులు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగేందర్‌గౌడ్ తెలిపారు. భువనగిరి ఎస్‌వోటీ సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. మండలంలో ఇంత భారీ ఎత్తున బియ్యం పట్టుబడడం మొదటి సారి కావడంతో పోలీసులు, ప్రజలు కంగుతిన్నారు. గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న వ్యాపార సమాచారాన్ని 100 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ప్రజలను పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఫోటో గ్రాఫర్ రంజిత్ కుటుంబానికి 1,60,000 చెక్కు అందజేత

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త,*

నవంబర్ 12,ఇటీవల మరణించిన ఫోటో గ్రాఫర్ చిట్టిప్రోలు రంజిత్ కుటుంబానికి తెలంగాణా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ కె హుస్సే న్ భరోసా చెక్కు అందజేశారు . హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ చిట్టిప్రోలు రంజిత్ ఇటీవల మృతి చెందాడు . తెలంగాణా ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం లో సభ్యుడుగా ఉన్న రంజిత్ కు మరణాంతరం . సంఘ కుటుంబ భరోసా నిధి నుండి మంజూరైన రూ 1,60,000 చెక్కును మంగళవారం టౌన్ హాల్లో ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్ సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివంగత రంజిత్ కుటుంబ సభ్యులకు రూ 1,60,000 లు సహాయం అందజేశారు. ఈ సంధర్భంగా శీరీ.హుస్సే న్ మాట్లాడుతూ పేద ఫోటో గ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతను అందించి ఆదుకోవాలని అన్నారు . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాల్లో ఫోటో గ్రఫీ రంగంలోని వారికి అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మాధవరెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదగిరి, జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు, గొట్టం రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి లక్ష్మణ్ ఫోటోగ్రాఫర్లు,తదితరులు పాల్గొన్నారు.

## మర్కుకు ఆశ్రమం ఆధ్వర్యంలో రాజాపేట లో నగర సంకీర్తన

*రాజాపేట, నవంబర్ 11 ప్రభాతవార్త*

కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం రాజపేట మండలంలో పలు గ్రామాలలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నగర సంకీర్తన కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నిర్వహించారు. రాజపేటలో శ్రీ రామకృష్ణ సాయి మందిరం లో, రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి, గ్రామాలలో మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగింది.. . దామోదర్, శ్రీనివాసులు,్ల శేఖర్, కూనూరు బిక్షపతి, రమేష్, భార్గవ్, వినయ్ కుమార్, సాహిత్ పాల్గొన్నారు.

## మేళ్లచెరువు తహసిల్దార్ కార్యాలయంలో 18వ తేదిన రేషన్ బియ్యం బహిరంగ వేలం

*మేళ్లచెరువు నవంబర్ 12 ప్రభాతవార్త*

స్థానిక తహసిల్దా్ర్ కార్యాలయంలో ఈనెల 18వ తేదీన 40 క్వింటాళ్ల అ క్రమ రేషన్ బియ్యంను బహిరంగ వేలం నిర్వహిస్తామని మంగళవారం తహసిల్దార్ జ్యోతి తెలిపారు. వేలం పాట కార్యక్రమంలో పాల్గొనే వారు ట్రేడింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, రూ.4 వేలు ధరావత్ ఫీజు చెల్లించాలని కోరారు.ము ందుగా అట్టి బియ్యంను శాంపిల్ చూసేవారు మేళ్లచెరువు తహసిల్దార్ కార్యాలయంలో చూడవలసిందిగా కోరారు. ఇంకా వివరాలు కావలసిన వారు మేళ్లచెరువు తహసిల్దార్ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా కోరారు.




## భూపతి యాదగిరి మృతి పార్టీకి తీరని లోటు

*రాజాపేట, నవంబర్ 12 ప్రభాతవార్త*



భూపతి యాదగిరి మృతి పార్టీకి తీరని లోటు అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం రాజాపేటమండలంపారుపల్లి గ్రామంలో ఎస్సీ సెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూపతి యాదగిరి మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలవేసి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల కోసం ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఇంటింటి సర్వే సక్రమంగా నిర్వహించాలి

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త,నవంబర్ 12*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక సాది. కారత కోసం చేపట్టిన సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే సక్రవ ంగా తప్పులు లేకుండా నిర్వహించాలని ఆర్డిఓ వీ శ్రీనివా సులు అన్నారు.హుజూర్ నగర్ మున్సి పాలిటీ పరిధిలోని 25వ వార్డు లో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన మహమ్మద్ రజాక్ బాబా ఇంటి వివరాల సేకరణ ఎన్యుమరేటర్ అన్నపూర్ణ చేస్తున్న ఇంటింటి సర్వేలో కుటుంబాల వివరాలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మందాడి నాగార్జున రెడ్డి, మున్సి పల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి స్థానికు లు తదితరులు పాల్గొన్నారు

## పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డికి సన్మానము

*హుజూర్నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 12*

హుజూర్ నగర్ పట్టణ సిపిఎం పార్టీ నూతన కార్యదర్శిగా ఎన్నికైన పల్లె వెంకటరెడ్డి కి వైయస్సార్సీపి జిల్లా నాయక ులు సుతారి శ్రీనివా సరావు మంగళవారం కలిసి శాలువా పూల మా లతో సత్కరిం చి శుభా కాంక్షలు తెలియ ఁజేశారు. ఈ సం దర్భంగా వైయస్సార్సీపి జిల్లా నాయకులు సుతారి శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించి సిపిఎం పార్టీలో అనేక ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగిన ఉద్యమాల్లో పాల్గొని సామాన్య కార్యకర్త స్థాయి నుండి జిల్లా కమిటి సభ్యుడిగా ఎదిగి నేడు హుజూర్ నగర్ సిపిఎం పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పల్లె వెంకటరెడ్డి ని అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో పట్టణ సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు రేపాకుల మురళి పాల్గొన్నారు



## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

*హుజూర్‌నగర్ రూరల్, నవంబర్12, (ప్రభాతవార్త):*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో స్వయంవెలిసిత శ్రీ ఆది వరాహలక్ష్మీ నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో మంగళవారం పూజాది కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి మంగళవారం108 తమలపాకులతో ఆకుపూజ ను అర్చకులు శాస్త్రోక్తంగా జరిపారు. వేకువజామున సుప్రభాత సేవ తో ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృత అభిషేకము, గంధసిందూరం, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల ప్రసాదాలు నివేదించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు . పూజా కార్యక్రమంలో



ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, గుండు శివకృష్ణ , గుండు గోపయ్య, సీతమ్మ, మొరిశెట్టి శ్రీనివాస్, కుక్కడపు శ్రీనివాస్, పాల్వాయి రవి, కీతా సుధాకర్, యరగాని లక్ష్మీనారాయణ, అనసూర్యమ్మ, రమణ, స్వాతి,ఆలయ ఈవో ఎం. పీ లక్ష్మణ రావు, అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## కాంగ్రెస్ పాలన తో రైతులకు కన్నీళ్లు ఐకేపి కేంద్రాలు ప్రారంభించి ధాన్యం

*హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 12, (ప్రభాతవార్త):*

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను గిట్టుబాటు ధరతో కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ను నిలువునా మోసగించిందని హుజూర్ నగర్ మాజీ జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి ఆరోపించారు . మంగళవారం మండలంలోని వేపల సింగారం మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో కాలువలు,చెరువులు తెగితే అడికారపార్టీ నాయకులు పట్టించుకోలేదని అన్నారు. ఎలాగోలా పండించిన పంట ను అమ్ముదామని మిల్లుల కు తరలిస్తే గిట్టుబాటు ధర రాక రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల తెలంగాణా లో వ్యవసాయ



రంగం సంక్షోభంలోకి నెట్టి వేయబడిందని మండిపడ్డారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి , కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, సాముల బ్రహ్మరెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు చడపంగు వెంకటేశ్వర్లు, సాముల హరిలీల పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు

*నేరేడుచర్ల నవంబర్12(ప్రభాతవార్త)..*

నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారి జావిద్ హెచ్చరించారు, ఆయన మంగళవారం నేరేడుచర్లలో విత్తనాల దుకాణాన్ని తనిఖీ చేసిన సందర్భంగా విత్తనాల కొనుగోలు పై రైతులకు పలు సూచనలు తెలిపారు రైతులు తప్పనిసరిగా సీడ్ లైసెన్సు గల షాపులో కంపెనీ విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి బిల్లులో ఆ విత్తన కంపెనీ ప్యాకెట్ కు సంబంధించిన లాట్ నెంబర్ మిగతా వివరాలు అన్నీ కూడా రాసేటట్లు చూసుకోవాలన్నారు,బిల్లు లేకుండా ఎవరు కూడా విత్తనాలని కొనవద్దని ఒకవేళ అలా ఎవరైనా అమ్మినట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే వెంటనే మండల వ్యవసాయ అధికారి కి తెలపాలన్నారు ,లూజు విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు, బిల్లు లేకుండా కొనుగోలు చేసినట్లయితే భవిష్యత్తులో ఒకవేళ ఆ విత్తనం ఏదైనా సమస్య వచ్చినట్లయితే ఫిర్యాదు చేసే అవకాశం ఉండదని,అటువంటి వారి పై చట్ట పరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉండదని తెలిపారు , విత్తనాలు కొనుగోలు చేసినతర్వాత ఆ విత్తనాలను మొక్క కట్టి మొలక శాతం చూసుకున్న తర్వాత నారు పోసుకోవాలని పేర్కొన్నారు



## నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్స్ అందజేత

*నేరేడుచర్ల, నవంబర్ 12 : నేరేడుచర్ల*

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన నూతనంగా ఉపాధ్యాయులకు మంగళవారం పీఆర్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బట్టు మధు, లింగం శ్రీనివాసరావు చేతుల మీదుగా సర్వీస్ బుక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఆయా పాఠశాలోని విద్యార్థులకు గుణాత్మక విద్యను, క్రమ శిక్షణ, నైపుణ్యాలు పెంపొందించే విధంగా బోధించాలని కోరారు. కార్యక్రమంలో పీఆర్టీయు మండల శాఖ అధ్యక్షుడు వై. సత్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శి మాతంగి సైదులు, మాజీ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు మామిల్ల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దీప్లానాయక్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న. జిల్లా ఉపాధ్యక్షుడు కీసర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## ఆహారోను జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాల లకు రూ 5116 ల ఆర్థిక సాయం

*. హుజూర్ నగర్ టౌన్, (ప్రభాతవార్త, నవంబర్ 12,*

హుజూర్ నగర్ పట్టణానికి చెందిన దివంగత రిటైర్డ్ టీచర్ శీ. డీ. అహారోను జ్ఞాపకార్థం వారి బావమరిది రిటైర్డ్ ఎం ఈ ఓ లీ.తీ దేవదానం పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలల కు ఒక్కొక్క పాఠశాలకు రూ 5,116లు చొప్పున ప్రధానోపాధ్యాయులకు మంగళవారం అందజేశారు. రిటైర్డ్ ఎంఈఓ ఎం బి. దేవదానం మాట్లాడుతూ అహ రోను ఇంగ్లీష్ టీచర్ గా, స్కాట్ మాస్టర్ గా పనిచేస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై స్కౌట్ మాస్టర్ గా పనిచేసి నాటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా అభినందన సర్టిఫికెట్ పొందిన ఆదర్శవంతమైన టీచర్ అన్నారు.ఆయన జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలకు తన వంతుగా ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన తెలిపారు

# చేప పిల్లల పంపిణితో మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు

*చింతలపాలెం (ప్రభాతవార్త, నవంబర్ 12,*

జిల్లా మత్స్య శాఖ అధికారి నాగులు నాయక్‌చేప పిల్లల పంపిణీతో మత్స్య కారుల జీవితాల్లో, కుటుంబాల్లో వెలుగులు నిండుతాయని జిల్లా మత్స్య శాఖ అధికారి నాగులు నాయక్ అన్నారు..మంగళవారం పులిచింతల బ్యాక్ వాటర్ నందు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లలను విడిచిపెట్టినట్లు తెలిపారు.. మండల పరిధిలోని కిష్టాపురం, చింత్రియాల, అడ్లూరు, రేబల్లె, నెమలిపురి గ్రామాలకు చెందిన నదుల్లో 1 లక్ష 32 వేల చేప పిల్లలను విడిచిపెట్టారు..ఈ సందర్భంగా జిల్లా మత్స్య శాఖ అధికారి మాట్లాడుతూ అధిక వర్షాల కారణంగా చేప పిల్లలను విడిచి పెట్టడం ఆలస్యం జరిగిందన్నారు... చేప పిల్లలను పెంచి, వాటి ఉపాధిని పొందాలన్నారు. ప్రతి మత్స్య కారుని కుటుంబం ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో 100 శాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మత్స్య శాఖకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు మత్స్య కారులు ఉపయోగించుకోవాలన్నారు.. కార్యక్రమంలో మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్, జిల్లా ముదిరాజుల సంఘ అధ్యక్షుడు బైరబోయిన శ్రీను, మత్స్య శాఖ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి, నాయకులు దాదాబుడే, జానీ, తదితరులు పాల్గొన్నారు



## హుజూర్ నగర్ వార్త

## ప్రభుత్వ పాఠశాలకు కలర్ టీవీ బహుకరణ

*నేరేడుచర్లనవంబర్12(ప్రభాతవార్త)*

నేరేడు చర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 2019 20 సంవ త్సర ంలో పదవతరగతి విద్యా౦భ్యసి ంచిన విద్యార్థులు డిజిటల్ బోధనకు ఉప యోగించే పదివేల రూపాయల విలువ గల కలర్ టీవీని మంగళవారం



విరాళంగా అందజేశారు, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాల విద్యార్థుల పట్ల ఆదరాభిమానాలు చాటుతూ వారిని ప్రోత్సహించేవిధంగా సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు, విద్యార్థులు దాతలు అందించే ప్రోత్సాహకాలని స్ఫూర్తిగా తీసుకొని చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కె సైదులు, ఎం నాగరాజు, వెంకన్న, దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు పి వీరబాబు రషీద్ ఖాన్ జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు నరసింహారావు, హస్మాన్, ఎన్ వి, భానుమతి, జానయ్య వెంకటరెడ్డి బికోజీ యాదగిరి రామ్మూర్తి బాలు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు విజయలక్ష్మి సరస్వతి వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న అధికారులు

*నేరేడుచర్ల, నవంబర్ 12(ప్రభాతవార్త)*



వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలంలోని లగచర్ల గ్రామం లో ఫార్మా కంపెనీ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో పాటు ఇతర అధికారులపైన దాడి చేయడం అమానుషం అని నేరేడుచర్ల తహసీల్దార్ సురగి సైదులు అన్నారు. మంగళవారం దాడిని నిరసిస్తూ స్థానికి తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడి చేసిన వారిని గుర్తించి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ మోనిక, ఆరవ నర్సయ్య, సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రెలు వీధి కుక్కల దాడిలో 20 గొర్రెలు మృత్యువాత

*చింతలపాలెం(ప్రభాతవార్త)*

వీధి కుక్కల దాడిలో 20 గొర్రెలు, మేకలు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది ..వివరాల ప్రకారం మండలం పరిధిలోని పులిచింతల ప్రాజెక్టు కాలనీ కి చెందిన ఆనంగి వెంకయ్య దొడ్లో ఉన్న గొర్రెల మందలపై వీధికుక్కలు సోమవారం రాత్రి సమయంలో దాడిచేసి 20 గొర్రెలను చంపేశాయి. వీధికుక్కలు గొర్రెలతో పాటు వాటిపిల్లలపై దాడిచేసి చంపేశాయి. యజమాని మంగళవారం తెల్లవారు జామున లేచి చూసే సరికి దొడ్లో మృతి చెంది ఉన్న గొర్రెలను చూసి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మయ్యారు..దీంతో దాదాపు రూ.లక్షన్నర పైగా నష్టం వాటిల్లిందని గొర్రెల కాపరి ఆరోపించారు. గొర్రెలు కాపుకొని జీవనం సాగిస్తున్నామన్నారు .ఎంతో కష్టపడి పెంచుకుంటున్న గొర్రెలు కుక్కలదాడిలో మృతిచెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. వీధి కుక్కలను కట్టడి చేయడంలో పంచాయతీ సిబ్బంది, అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. జరిగిన ఘటనకు సంబంధించి నష్ట పరిహారం అందేలా అధికారులు చొరవ చూపాలని కోరారు..



## కలెక్టర్ పై దాడిని ఖండిస్తున్నాం

### తహశీల్దార్ కార్యాలయ అధికారులు

*ప్రభాతవార్త పినపాక, నవంబర్ 12*



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై దాడిని తాము ఖండిస్తున్నట్లు మండల తాసిల్దార్ అద్దంకి నరేష్, కార్యాలయ సిబ్బంది మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా,దుద్యాల మండలం,లగచర్ల గ్రామంలో ఔషద పరిశ్రమల ఏర్పాటుకు స్థలసేకరణ నిమిత్తం వెళ్ళిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పై లగచర్ల గ్రామస్తులు దాడి చేయడం బాధాకరమని,ప్రజల సేవల నిమిత్తం విధులు నిర్వహించే ప్రభుత్వ అధికారులపై ఇటువంటి దాడులను ప్రభుత్వ ఉద్యోగులమైన తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలుపుతూ తహశీల్దార్ అద్దంకి నరేష్,కార్యాలయం అధికారులు,సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధులలో పాల్గొన్నారు. తహశీల్దార్ నరేష్,డిప్యూటీ తహశీల్దార్ సమ్మయ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్,సీనియర్ అసిస్టెంట్ రమేష్,సర్వేయర్ నరేష్,జూనియర్ అసిస్టెంట్ సురేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌పై దాడి పట్ల రెవెన్యూ ఉద్యోగుల నిరసన

*అశ్వాపురం, నవంబర్12, ప్రభాతవార్త.*



వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై సోమవారం రైతులు చేసిన దాడికి నిరసనగా తహసిల్దార్ బి స్వర్ణ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజలతో మమేకమయ్యే రెవె న్యూ ఉద్యుగులకు అభ ద్రత బావం ఏర్పడటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఐ లు కాంతయ్య, లావణ్య, యుడిసిలు రాజేశ్వరరావు, నర్సింహారావు, సిబ్బంది అను, వెంగల రా సైవు, సర్వేష్, మురళి, మల్లేష్, రాజేష్, రవి, ముత్యం,కన్నమ్మ, సతీష్, సత్యనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టేకు కలప స్వాధీనం

*కరకగూడెం, ప్రభాతవార్త*



అక్రమంగా ఓ ఇంట్లో దాచిపెట్టిన టేకు కలపను మంగళవారం స్వాధీనం చేసుకున్నట్టు అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ గోవింద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తుమ్మలగూడెం గ్రామంలో ఓ ఇంట్లో ఎటువంటి అనుమతులు లేకుండా టీ కు కలపను దాచిపెట్టారు. సాధారణ తనిఖీల్లో భాగంగా అటవీ శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ ఇంట్లో టేకు కలప వారి కంటపడింది దీంతో వాటిని అధికారులు పరిశీలించారు. దీనికి సంబంధించిన పత్రాలను ఇంటి యజమాని అడగగా వారి వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడంతో కలపను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి బయ్యారం రేంజ్ ఆఫీకు కు తరలించారు. దాని విలు వ లక్ష రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ బి ఓ రోజా.

## ఇన్ఫార్మర్ నెపంతో గిరిజనుడిని హత్యచేసిన మావోయిస్టులు

### బీజాపూర్ జిల్లాలో ఘటన



*చర్ల ప్రభాతవార్త*

ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులు ప్రజాకోర్టు నిర్వహించి ఓ గ్రామస్థుడిని హత్య చేశారు. పోలీసు ఇన్‌ఫార్మర్‌గా ఆరోపిస్తూ వందలాది మంది గ్రామస్తుల సమక్షంలో పదునైన ఆయుధంతో హత్య చేసారు. ఈ ఘటన జంగ్లా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.మత్వారా గ్రామానికి చెందిన మద్వి దూలారును మావోయిస్టులు కిడ్నాప్ చేసారు. ఒకరోజు ముందు పోతేనార్ గ్రామంలో ప్రజా దర్బారు నిర్వహించారు. ప్రజాకోర్టులో పోలీసు ఇన్‌ఫార్మర్ అని ఆరోపించారు. తప్పును ఒప్పించి అతనికి మరణశిక్ష విదిస్తూ పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేశాడు.కాగా ఈ విషయంపై మంగళవారం పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి భద్రతా బలగాలను పంపినట్లు ఏఎస్పీ చంద్రకాంత్ గవర్ణ తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## జిల్లా ఎంపీడీవోల సంఘం అధ్యక్షుడిగా జమల రెడ్డి

*బూర్గంపహాడ్ నంబర్ 12,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షుడిగా జమలారెడ్డిని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా బూర్గంపాడు మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీఓ సునీల్ శర్మతో పాటు సూపరిండెంట్ రవీందర్ యు డి సి రఘు, ఐకెపి ఎపిఎం నాగార్జున లతోపాటు సిబ్బంది ,కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 16న ఉద్యోగం మేళ రిజిస్ట్రేషన్

*భీమదేవరపల్లి నవంబర్ 12 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నిరుద్యోగులు ఈనెల 16న ఉద్యోగం మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎంపిడిఓ వీరేశం తెలిపారు. మంగళవారం రోజున ఎంపీడీవో వీరేశం తెలిపిన వివరాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వంలో అనుసంధానమైన దుబాయ్ లోని టాంకాం, ఒయాసిస్ మాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ లోని ఉద్యోగాలకు ఈ నెల 16న ముల్కనూర్ రైతు వేదికలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు మొదటి సారి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పోలీస్ అధికారులు సంతోషం వ్యక్తం చేసిన రైతులు...ప్రభాత వార్త ఎల్కతుర్తి ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఐకెపి సీసీఐ సొసైటీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పోలీస్ అధికారి సీఐ పులి రమేష్, ఎస్సై గోదారి రాజ్ కుమార్ మంగళవారం రోజున ప్రత్యక్షంగా రైతుల వద్ద కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మండల కేంద్రం లోనే కాకుండా దండేపల్లి, సూరారం ఇతర గ్రామాలలో నీ కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు దళారులు మాటనమ్మొద్దని కోతలు తూకం .మిల్లర్లు మోసం చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. వారి వెంట సిబ్బంది బక్కయ్య, రాజు, సెంటర్ల నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన బల్దియా అడిషనల్ కమిషనర్

*ప్రభాత వార్త పోచమ్మ మైదాన్*

కార్పొరేషన్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ అడిషనల్ కమిషనర్ గా ఇటీవల నియమితులైన ఈసంపల్లి జోన్హా మంగళవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ను ఓ సిటీలోని క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ కు మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు.

## గిరిజనేతరుడిపై చర్యలేవి

### గిరిజన హక్కులను కాలరాసిన గిరిజనేతరుడు

### దొడ్డిదారిలో ఎస్టీ సర్టిఫికెట్ పొంది దర్జాగా పదవులు..

### ఇరవై ఐదు సంవత్సరాలు దర్జాగా ప్రజా ప్రతినిధి

*చర్ల,ప్రభాతవార్త :*



గత 25 సంవత్సరాలుగా ఎస్టీ బోగస్ కుల ధృవీకరణ పత్రంతో లబ్ధి పొందిన గీదా కోదండ రామయ్య పై ప్రభుత్వం చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిందే. (ర్ఘ్) చైర్మన్ పాయం సత్యనారాయణ డిమాండ్ చేసారు. మంగళవారం నాడు చర్ల మండల కేంద్రం భద్రాద్రి డిగ్రీ కళాశాలలో ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చర్ల మండల కేంద్రానికి చెందిన గీద కోదండ రామయ్య 1988 సంవత్సరంలో స్కూల్ రికార్డును టాపరింగ్ చేసి ఎస్ టి గా నమోదు చేయించి మూడుసార్లు సర్పంచ్ గా పోటీ చేసి గెలిచి మరియు రెండుసార్లు ఎంపీపీగా ఎన్నికై ప్రభుత్వాలను మోసం చేస్తూ పదవిని అడ్డుపెట్టుకొని అనేక రాజకీయ పదవులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతూ రాజా లాగా రాజభోగాలు అనుభవించిన సదరు వ్యక్తిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు షెడ్యూల్ ప్రాంతాలలో విచ్చలవిడిగా రెవెన్యూ అధికారులు కొంతమంది గిరిజ నేతరులకు ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని అన్నారు హెల్త్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో కూడా బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు అనుభవిస్తున్న వారు పై కూడా చర్యలు తీసుకోవాలని ఈ యొక్క కార్యక్రమంలో నాయక పోడు సేవా సమితి సంఘం రాష్ట్ర కార్యదర్శి పున్నం రామకృష్ణ సీనియర్ ఆదివాసి నాయకులు మాజీ ఎంపీపీ గొంది ముయ్యన్న. సీనియర్ ఆదివాసి కుల పెద్ద సున్నం సుబ్బయ్య తుడుందెబ్బ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాటి లక్ష్మణరావు. ఆదివాసి గిరిజన విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు ఈర్ప ప్రకాష్ నీలం రమణయ్య పూజారి ఆదినారాయణ కుల పెద్ద పూజారి కొండబాబు జిఎస్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ గొంది లీలా ప్రసాద్ యాక న బ్రోరసింహారావు పాయం సన్యాసి తోలం రామకృష్ణ. ఇ ఇర్ప శరత్,కోరం. బిట్టు, కణితి. భానుప్రకష్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## అధికారులపై దాడికి దిగిన వారిపై చర్యలు తీసుకోవాలి

*ఐనవోలు,నవంబర్12,ప్రభాతవార్త*

వికారాబాద్ జిల్లా లంగచెర్ల గ్రామం లో కలెక్టర్ ప్రతీక జైన్,ప్రత్యే క అధి కారి వెంకట్ రెడ్డిల వాహనాలను ధ్వంసం చేసి దాడికి దిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర సిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆ వరణంలో తాసిల్దార్ విక్రమ్ కుమార్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.సందర్భం గా టీజీటీఏ రాష్ట్ర నాయకులు వి క్రమ్ కుమార్ మాట్లాడుతూ ఇలాం టి సంఘటనలు పునరావృత్తం కా కుండా బాధ్యులపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరా రు.అనంతరం తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసి యేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య మాట్లా డారు.జిల్లాస్థాయి అధికారులకే భ ద్రత లేనప్పుడు కిందిస్థాయి ఉద్యో గుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ సంఘటనపై తక్షణమే ఉన్నతా ధికారులు ప్రభుత్వ స్పందించి బా దులపై చర్యలు తీసుకొనుటకు పోలీస్ శాఖ అధికారులకు ఆదే శాలు జారీచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయబ్ తాసిల్దార్ అనిల్ కుమార్,మండల గిర్దవర్ రాణి, అదనపు గిర్దవర్ మల్లయ్య, జూనియర్ సహాయకులు రమేష్, మొహినుద్దీన్,విజయ,జయ శ్రీ సాంబరాజు, ధరణి ఆపరేటర్ సత్య,ఐలయ్య, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.



# సిపిఎం మహాసభలు జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**భువనగిరి రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త :** జిల్లా మూడవ మహాసభలో భాగంగా నవంబర్ 15 నుండి డిసెంబర్5 వరకు ఇంటింటికి సిపిఎం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక సుందరయ్య భవనంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అనేక సమస్యలపై, అనేక రకాల ఇబ్బందులతో ప్రజలు జీవనాన్ని సాగిస్తున్నారని ఈ నేపథ్యంలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చారిత్రాత్మకంగా నిర్వహించే సిపిఎం జిల్లా మూడవ మహాసభ సందర్భంగా జరుగు ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ప్రజలు, మేధావులు, పెద్దలు, కార్మికులు, ప్రజాతంత్ర వాదులు, ప్రజాసంఘాల



నాయకులు, ప్రతి ఒక్కరూ ఇంటింటికి సిపిఎం ను ఆదరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు, మాటూరు బాలరాజు, దోనూరు నర్సిరెడ్డి, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని శవం లభ్యం

*బీబీనగర్ నవంబర్ 12 ప్రభాతవార్త:*



బీబీనగర్ ఘట్కేసర్ రైల్వే స్టేషన్ల మధ్యలో గుర్తుతెలియని శవం లభ్యమైనట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ జె. కృష్ణారావు తెలిపారు. ఘట్కేసర్ రైల్వే స్టేషన్ నుండి బీబీనగర్ రైల్వే స్టేషన్ దిగువ లైన్ లో కిలోమీటర్ నెంబర్ 225/2022 దగ్గర సుమారు 40 సంవత్సరాల వయసు గల వ్యక్తి రైలు బండి కిందపడి మరణించి ఉంటాడాన్ని నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. మృతుడి ఒంటి పైన క్రీం కలర్ చొక్కా, నీలం కలర్ బనీన్, కాఫీ కలర్ ప్యాంట్, ఎర్రని డ్రాయర్ కలిగి ఉన్నాడని, నల్లని తెల్లని గడ్డం మీసాలు వెంట్రుకలు కలిగి ఉన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరిచినట్లు తెలిపారు. సమాచారం తెలిసినవారు 98 482 22 169,8712568454 లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# చందుపట్ల పిఎసిఎస్ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ

*భువనగిరి రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త :*

నిబంధనలను విస్మరించి విధుల దుర్వోగానికి పాల్పడిన చందుపట్ల పాలకవర్గాన్ని రద్దు చేస్తూ సోమవారం రాష్ట్ర కోఆపరేటివ్ డైరెక్టర్ రిజిస్టార్ పి ఉదయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు డిసిఓ వెంకటరెడ్డి తెలిపారు. కోఆపరేటివ్ యాక్ట్ నిబంధనలు పాటించకుండా పెట్రోల్ బంకు, గోదాముల నిర్మాణం చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపి చర్యల నిమిత్తం డైరెక్టర్ ఆఫ్ రిజిస్టార్ కి నివేదించగా





చందుపట్ల పిఎసిఎస్ చైర్మన్ మందడి లక్ష్మి నరసింహా రెడ్డి, పాలకవర్గ సభ్యులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు డి సి ఓ తెలిపారు. సొసైటీ కార్యకలాపాల నిర్వహణ నిమిత్తం అసిస్టెంట్ రిజిస్టర్ కే వెంకటరెడ్డిని నియమిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

# రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

*భువనగిరి రూరల్ నవంబర్ 12 ప్రభాతవార్త :*



భువనగిరి మండలం పగిడిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గల ఎగువ లైన్ లో మంగళవారం మధ్యాహ్నం రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలిలా.. రైలు బండి నెంబర్ 18519 లింగి ఎక్స్ప్రెస్ రైలు క్రింద పడి గుర్తుతెలియని వ్యక్తి వయసు సుమారు 30 చామన చాయ రంగు కలిగి ఉన్నాడు. అతని శవమును భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీ గదిలో భద్రపరచినట్లు ఆచూకీ తెలిసినవారు భువనగిరి రైల్వే హెడ్ కానిస్టేబుల్ జె. కృష్ణారావు 9848222169 8712568454 లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ఉచిత మెగా పశువైద్య శిబిరం

*గుండాల నవంబర్ 12,ప్రభాత వార్త.*



మండలంలో వెల్మజాల గ్రామంలో పశుసంవర్ధకశాఖ, పశుగణాభివృద్ధి ఆధ్వర్యం లో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 312 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు, 65 పశువులకి చుడి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా .యాకుబ్ ,వెటర్నరీ అసిస్టెంట్ ప్రవీణ్, పాల సెంటర్ చైర్మన్ ఎనగందుల యాదగిరి, గోపాలమిత్రులు వంగూరి గోవింద్, కృష్ణ, శ్రీను, నరేశ్,సోమశేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక సోమవారం సందర్భంగా పోటెత్తిన భక్తులు

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నార్కట్‌పల్లి, నవంబర్ 12 ప్రభాతవార్త** తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం భక్తులు పోటెత్తారు. పరమశివుని దర్శించు కుని గట్టు ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి ప్రత్యేక అభిషేకార్చనలు నిర్వహించి స్వామి వారిని దర్శించి పులకించి పోయారు. హరిహరులకు ప్రీతికరమైన కార్తీక మాసం సందర్భంగా హరుని క్షేత్రంలో హరికి ప్రీతికరమైన సత్యనారాయణసా ్వమి వ్రతాలను సామూహికంగా ఆచరించారు భక్తులు. తెల్లవారుఝామునుండే అటు హరికి ఇటు హరునికి ప్రత్యేక పూజలతో గట్టు ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. గర్భాలయంలో స్వామి వారిని దర్శించుకోడానికి కూడా భక్తులు కదిలి వచ్చారు. భక్తుల తాకిడికి సరిపడ ఏర్పాట్లు చేశామని ఆలయ అధికారులు తెలిపారు.

# జిల్లా ఉపాధ్యక్షుడుగా చెరుపల్లి సిద్దులు

*గుండాల ,నవంబర్ 12 ప్రభాతవార్త .*



తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులుగా చెరుపల్లి సిద్దులును నియమిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చెరుపెల్లి సిద్దులు మాట్లాడుతూ అరవై యేండ్ల ప్రజల ఆకాంక్ష తెలంగాణ ప్రజల సామూహిక పోరాటంతో ఫలించిందని,యావత్ తెలంగాణ నీళ్ళ, నిధుల, నియమకాల కోసం గోసబడ్డదని, తొలి దశ పోరాటంలో 365 మంది పోలీసు కాల్పుల్లో అమరులయ్యారన్నారు. 1990ల రెండవ అర్ధ భాగంలో ప్రారంభమైన తెలంగాణ జన సభ క్రియాశీల కార్యకర్తగా ఉమ్మడి నల్లగొండ జిల్లా లో అనేక ప్రాంతాలలో కార్యాచరణను కొనసాగించడం జరిగిందన్నారు. గత ఆరు సంవత్సరాల నుండి డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వాన కొద్ది మందితో ఉద్యమకారుల హక్కుల సాధన కోసం ప్రారంభమైన ఉద్యమం నేడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిందన్నారు. తనను నియమించిన డాక్టర్ చీమ శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# దాచారంలో పశు వైద్య శిబిరం

*మోత్కూర్ నవంబర్ 12 ప్రభాతవార్త.*



మోత్కూర్ మండలం దాచారం గ్రామంలో పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారంతో మంగళవారం గర్భకోశ నివారణ శిబిరాన్ని నిర్వహించారు .ఈ శిబిరాన్ని నల్గొండ జిల్లా డిఎల్డిఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 32 ఎదకురాని పశువులను చుడి పరీక్షలు నిర్వహించారు. 122 పశువులకు గాలి కుంటూ వ్యాధి టీకాలను వేశారు. పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పాడి రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ ఎడి మోతిలాల్,విఎఎస్ డాక్టర్ సంతోష్ కుమార్ , గోపాలమిత్ర సూపర్ వైజర్లు మర్రి మహేష్ ,అనిల్ కుమార్, గోపాల మిత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పులబాధకు కౌలురైతు మృతి

**కట్టంగూర్,నవంబర్ 12.ప్రభాతవార్త** అప్పులబాధతో క్రిమిసంహారక మందు సేవించి ఓ కౌలు రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని మునుకుంట్ల గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కట్టంగూర్ పోలీసులు, కుటుంబసభ్యులు అందించిన వివరాల ప్రకారం మునుకుంట్ల గ్రామంలోని గీత కార్మిక కుటుంబానికి చెందిన తండు కంట్ల మహేశ్వర్(35) గీత కార్మిక వృత్తిని చేస్తూ తనకున్న కొద్దిపాటి వ్యవసాయంతోపాటు మరో నాలుగు ఎకరాలను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేశారు. పత్తిని సాగుచేయగా సరైన పంట రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయాడు. దీంతో అప్పులభారంతో మనస్థాపం చెంది తన వ్యవసాయ బావివద్ద సోమవారం సాయంత్రం క్రిమిసంహారక మందు సేవించి తన సోదరికి సమాచారం అందించారు. వెంటనే కుటుంబసభ్యులు కంట్ల మహేశ్వర్‌ను హుటాహుటీన నల్లగొండలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ పరిస్థితి విషయమించడంతో నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా పరిస్థితి తీవ్రంగా విషమించి మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. ఈమేరకు మృతుని భార్య తండు భవాణీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు కట్టంగూర్ హెడ్ కానిస్టేబుల్ రామలింగయ్య వెల్లడించారు.

# దాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలతో ప్రదర్శన

*మోత్కూర్ నవంబర్ 12 ప్రభాతవార్త.*



వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ తాసిల్దార్ రెవెన్యూ అధికారులపై గ్రామ ప్రజలు దాడి చేయడానికి నిరసిస్తూ మోత్కూర్ రెవెన్యూ కార్యాలయ సిబ్బంది మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు

## యశోదా హాస్పిటల్స్ లో న్యూరో మానిటరింగ్ సాంకేతికతతో సంక్లిష్ట

### -వెన్నెముక కణితి విజయవంతంగా తొలగింపు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యశోదా ఆసుపత్రిలో సాంకేతికతలో ముందుండి, అత్యాధునిక న్యూరో మానిటరింగ్ సాంకేతికత సాయంతో వెన్నెముక డి5–డి6–డి7 స్థాయిలో ఉన్న సంక్లిష్ట కణితిని విజయవంతంగా తొలగించడంలో సఫల మైనట్లు న్యూరో సర్జన్ డాక్టర్ కె.ఎస్. కిరణ్ తెలిపారు. మంగళవారం స్థానిక ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాల కల్లెం అండాలు అనే మహిళకు మూడు సార్లు మునుపు ఆపరేషన్ చేయించుకున్నప్పటికీ, తీవ్రమైన పరేస్తేసియా (చర్మంలో జల్లుమనడం), నడవడంలో ఇబ్బందులతో మూడు సంవత్సరాలుగా బాధపడుతూ ఉన్నారు. ఇంతకుముందు పూర్తి కణితి తొలగించడానికి విఫలమైన నేపథ్యంలో, మా వైద్య బృందం ఈ సవాలును స్వీకరించి ఆమెకు పరిష్కారం అందించామని చెప్పారు. ఆపరేషన్ సమయంలో న్యూరో మానిటరింగ్ సాంకేతికత సాయంతో, కణితిని జాగ్రత్తగా విడదీయడం జరిగిందని వెన్నెముకకు అతుక్కుని ఉన్నందున ఈ ప్రక్రియ ఎంతో జాగ్రత్తగా సాగించవలసి వచ్చిందన్నారు. డెంటేట్ లిగమెంట్ వద్ద సున్నితంగా కుట్లు వేసి కణితిని కత్తిరించడం జరిగిందని మొత్తం ప్రక్రియలో న్యూరోమానిటరింగ్ ఉపయోగించి ఎటువంటి నరాల నష్టం లేకుండా కణితిని పూర్తిగా తొలగించామన్నారు. ఈ విజయవంతమైన సర్జరీ తో రోగి అండాలుకి ఎట్టకేలకు ఉపశమనం లభించిందన్నారు. కట్టింగ్ ఏడ్జ్ సాంకేతికతతో, విశేష నైపుణ్యం కలిగిన మా వైద్య బృందం ఈ విప్లవాత్మక చికిత్సను అందించగలగడం యశోదా హాస్పిటల్స్ కట్టుబాటు, సేవా నిబద్ధతకు ఒక సాక్ష్యమన్నారు. రోగి అండాలు మాట్లాడుతూ తనకు మూడు ఆపరేషన్లు జరిగినా ఆరోగ్యం కుదుటపడలేదని యశోద హాస్పిటల్ లో జరిగిన ఆపరేషన్ తో పూర్తిగా నయమై నడుస్తున్నానని చెప్పారు.




## ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలి

సూర్యాపేట నవంబర్ 12 ప్రభాతవార్త

: ధాన్యం సేకరణ పక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సూర్యాపేట మండలంలోని పిల్లలమర్రి, బాలెంలా, రామన్నగూడెం,పిఎసిఎస్, ఐకెపి నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు, రైతులు తరలించిన ధాన్యం నిల్వలను, వాటి నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. మాశ్చరైజ్ మీటర్ ద్వారా ధాన్యం తేమశాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రైతులు ధాన్యం తీసుకువచ్చేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ధాన్యం కోనుగోలు అనంతరం మిల్లులకు రవాణా దిగుమతి వేగంగా జరగాలని టాబ్ ఎంట్రీలు త్వరగా చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతులకు 48 గంటల్లో డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, పిఎసిఎస్ సీఈవో శ్యాంసుందర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిందే

### -ఇతర జిల్లాల ధాన్యానికి టోకెన్ సిస్టం

### --మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

మిర్యాలగూడ, నవంబర్ 12 ప్రభాతవార్త

మిర్యాలగూడ పరిసర ప్రాంతాల్లోని అన్ని రైస్‌మిల్లుల్లో అన్ని రకాల ధాన్యం కొనుగోలు చేయాల్సిందేనని మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌నారాయణ్అమిత్ అన్నారు. మంగళవారం వేములపల్లి మండలం శెట్టిపాలెం, మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి సమీపంలోనిపలు రైస్‌మిల్లులను మిర్యాలగూడ తహశీల్థార్ హరిబాబు, మిర్యాలగూడ వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్,అర్ఐ సత్యనారాయణలతో కలిసి సందర్శించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పిస్తూ ప్రతి రైస్‌మిల్లు అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మిల్లర్స్ అసోసియేషన్‌కు తెలిపినట్లు పేర్కొన్నారు. కొనుగోలు చేయడకుండా రైతులను ఇబ్బంది పెట్టిన మిల్లు యాజమాన్యంపై చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 2,5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఒకటి రెండు చోట్ల మినహాయిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం దిగుమతి అవుతుందని, రైతులు అధైర్యపడవద్దని సూచించారు.మిర్యాలగూడ పరిధిలోని మిల్లులకు 3వేల ట్రాక్టర్ల వరకు దిగుమతి చేసుకునే కెపాసిటీ ఉందని, అంతకుమించి ధాన్యంవచ్చినప్పుడు మాత్రమే కొంత ఇబ్బంది జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఇతర జిల్లాల నుండి వచ్చే ధాన్యం ఎంత మొత్తంలో వస్తుందో



తెలియకపోవడంతో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇతర జిల్లా నుండి వచ్చే ధాన్యానికి టోకెన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసినట్లుతెలిపారు. సూర్యాపేట, హుజూర్‌నగర్ ప్రాంతాల నుండి వచ్చే రైతులు అయా మండలాల వ్యవసాయాధికారుల వద్ద టోకెన్లు తీసుకొని మిల్లులకుచేరుకోవాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుండి కూడా ధాన్యం దిగుమతి కాకుండా చెస్‌పోస్టులను బలోపేతం చేసినట్లు అయన తెలిపారు.మద్దతు ధర లభించని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి బోనస్ పొందవచ్చునని సూచించారు. మిర్యాలగూడపరిధిలో 74 కేంద్రాల్లో 51 సన్నరకం ధాన్యం కొనుగోలు చేయడానికి ఏర్పాటు చేసినట్లు అయన పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడుమానిటరింగ్ చేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం దిగుమతి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు కూడా అధికారులకు సహకరించాలని కోరారు.

## రైతులకు సరిపడా గన్ని బ్యాగులను. అందుబాటులో ఉంచాలి

### పగడ్బందీగా సమగ్ర సర్వేను నిర్వహించాలి.

### .జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.

.నూతనకల్.. నవంబర్ 12 ప్రభాతవార్త..



రైతులకు సరిపడా గన్ని బ్యాగులు అందేలా చూడాలని, కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మండల అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏఎంసి గోదామును పరిశీలించారు.మండలంలోని ధాన్యపు కొనుగోలు కేంద్రాలకు సరిపడా గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయా లేవా అనే విషయాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గన్ని బ్యాగుల కొడతా లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతుల వద్ద నుండి ధాన్యమును కొనుగోలు చేసే క్రమంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. మండలంలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు,తహ సిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత,ఏపిఎం రమణాకర్, సీసీ ముత్తయ్య, గోదాం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భీమ లింగేశ్వర ఆలయంలో కోటి దీపోత్సవం

### మహిళా భక్తుల కోటి దీపోత్సవ కార్యక్రమం

### .భారీగా హాజరైన మహిళా భక్తులు

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 12,

హుజూర్ నగర్ పట్టణం లోని భీమ లింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా మంగళవారం మహా శివుడికి మహా రుద్రాభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 200






మంది మహిళ భక్తులు కోటి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, కీతా మల్లికార్జున్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ రెడ్డి, చిన్నం సురేష్, పొనుగుపాటి అశోక్, రామిశెట్టి రాము, పలువురు పుర ప్రముఖులు మహిళా భక్తులు పాల్గొన్నారు

## అనుమతి లేకుండా నిల్వ ఉంచిన మందులు సీజ్

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూధాన్‌పోచంపల్లి మండలంలో దేశ్‌ముఖి గ్రామంలోని ఆకుల గోపినాథ్ అనే వ్యక్తి అనుమతులు లేకుండా లైసెన్స్ లేని ప్రాంగణంలో నిల్వ ఉంచిన 31 రకాల మెడికల్ మందులను సీజ్ చేయడం జరిగిందని భద్రాద్రి జిల్లా డ్రగ్స్ ఇన్స్‌పెక్టర్ జే.అశ్విన్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు వ్యక్తిపై డ్రగ్గ్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్ 1940 ప్రకారం కేసు నమోదు చేశామని, సీజన్ చేసిన మందులను చౌటుప్పల్‌లోని న్యాయస్థానంలో పొందుపరచడం జరిగిందని అన్నారు. సీజ్ చేసిన మందుల విలువ రూ.40వేలు ఉంటుందని అంచనా వేశారు.